ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Reg. H. 309

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111272

సంపుటి 7 : సంచిక 298 * సికిందరాబాద్ 5.8.1967 శనివారం * 6 పేజీలు : 10 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి

బ్యాలియల్ 240 సెం.మీ. వరకు	సెం.మీ. 1	3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు	..	2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు, కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	సెం.మీ.	4-00 (పర్ ఛార్జి అదనం)

వివరాలకు : అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు జాతి ఆత్మవిశ్వాసానికి ప్రతీక

రెండు కాలువలకు నీరు వదలిన సందర్భంలో ప్రధాని ఉద్ఘాటన

అదనపు సహాయం విషయమై కేంద్ర ప్రభుత్వం పరిశీలించగలదని ప్రకటన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

విజయపురి, ఆగస్టు 4

ప్రాంతీయ తత్వం వల్ల దేశసమైక్యతకు మహోపద్రవం ఏర్పడినదనీ, దానిని అరికట్టకపోతే మనం ఇంకా కష్టాలపాలు కావలసి వస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు హెచ్చరించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి-ఎడమ కాలువలలోకి నీరువదిలే కార్యక్రమాలకు ప్రధాని నేటి సాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు. కుడి కాలువ ద్వారా ఎడ్యుకేమీట నొక్కగానే పంపులద్వారా తలుపులు తెరచుకొని నీరు వదలగల గ్రక్కుమూకాలువలలోకి ప్రవహించింది. అదే క్షణంలో, స్వర్గీయ ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ చిత్రపటం ఆవిష్కరణ కూడా జరిగింది.

కుడికాలువకు జవాహర్ లాల్ పేరు, ఎడమ కాలువకు లాల్‌బహదూర్ పేరు పెట్టారు. కాలువ పని పూర్తి అయిన తరువాత ప్రపంచమున కంతకూ పెద్ద కాలువ కాగలదు. దీని పొడవు 203 మైళ్ళు. ఇప్పటికే 57 మైళ్ళు పూర్తయిన ఈ కాలువ అయిదు జిల్లాలకు నీరిచ్చు అందిస్తున్నది.

కుడి కాలువ 14 లక్షల 88 వేల ఎకరాలకు నీరు అందివ్వకలుగుతుంది. దీని మొత్తం పొడవు 218 మైళ్ళు. ఇప్పటికే 44 మైళ్ళు త్రవ్వబడిన ఈ కాలువ ద్వారా 70 వేల ఎకరాలు పారుటలోకి వస్తాయి.

ప్రధాన మంత్రి తమ ప్రసంగంలో ఈ ప్రాజెక్టు నిర్మాణమునకు తోడ్పడిన కార్యకర్తలందరినీ అభినందిస్తూ, ఈ రెండు కాలువలు ఎన్ని ఎకరాలకు నీటిని అందించడంవల్ల ఇప్పటికే మిగులు రాష్ట్రమయిన ఆంధ్రప్రదేశ్ దేశమంతటికీ ఆహారం ఇవ్వకలుగుతుందని చెప్పారు.

కృష్ణా-గోదావరీజలాల వినియోగం గురించి వివాదాలను ప్రస్తావించి ప్రాంతీయ లేదా రాష్ట్రప్రయోజనాలకన్న జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు. అట్టి వివాదాలు మహారాష్ట్రలో మాత్రమే వున్నట్టు అనుకోరాదు. యూరప్ దేశాలు, ఇతర దేశాలలో కూడా అట్టి వివాదాలు ఉన్నాయని చెప్పారు. మన దేశంలో నదులను జాతీయసమైక్యతకు చిహ్నాలుగా పరిగణించాలని, ఒకానొక నది ఏప్రాంతంలో ప్రవహిస్తున్నప్పటికీ అది యావద్దేశానికి చెందినదేనని ఆమె చెప్పారు.

ప్రధాని ప్రసంగంలో ఎక్కువ భాగం ఈసమస్యకు సంబంధించిఉన్నది. నదీజలాల సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించడానికై ఆంధ్ర-మైసూరు-మహారాష్ట్ర ముఖ్యమంత్రులను చర్చలనిమిత్తం ఢిల్లీకి ఆహ్వానించినట్టు ఆమె స్రువపరిచారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ఇంకా ఇలా చెప్పారు:-

ఈ రాష్ట్రం దేశానికి అయటను డి ప్రమాదం హెచ్చరిస్తున్నది. ఇక దేశంలో పరిస్థితి చూచినట్టయితే దారిద్ర్యం, అసౌకర్యతలతో పోరాటం జరపవలసి ఉన్నది. అయటను డి హెచ్చరిస్తున్నప్పుడు కన్న ఇవిలాల్రమాదకరమైనది. దేశ ప్రజలు సమైక్యంగా నిలచి ఈ సమస్యాన్ని ఎదుర్కోవడం అవసరం. ప్రాంతీయ ప్రయోజనాలకన్న జాతీయ ప్రయోజనాలకు అగ్రస్థానం ఇవ్వాలని ప్రధాని వక్కాణించారు.

భారతదేశంవంటి మహాదేశంలో భిన్నాభిప్రాయాలు నెర్పడడం సహజమే. అయితే వాటిని సామరస్య ధోరణిలో పరిష్కరించుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లో అధికంగా ఆహారధాన్యాలను పండిస్తే అది యావద్దేశానికి లాభిస్తుంది. ఇనుము వంటి ద్వారా చేకూరే ప్రయోజనాలు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి పరిమితం కావాలని అనలేము. అదే విధంగా, ఆంధ్రప్రదేశ్‌లో పండించే ఆహార ధాన్యాలు ఆంధ్రలోనే వినియోగించుకోవాలని చెప్పలేము. అవసరాలు ఉపాధారంగా ఉన్నాయి కాబట్టి. ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాలను అధికంగా పండించాలని ప్రధాని చెప్పారు.

నదీజలాల సమస్యను అన్నదమ్ముల వలె పరిష్కరించుకోగలమని ఆంధ్ర, మైసూరు ముఖ్యమంత్రులు తుంగభద్ర ఎగువ కాలువ ప్రారంభోత్సవ సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని ఆమె గుర్తుకు తెస్తూ మహారాష్ట్రను మూడవ సోదరునిగా పరిగణించాలని అన్నారు.

నాగార్జునసాగర్ మండి కాలువలకు నీరు వదలిన సంఘటనను జాతి చరిత్రలో నూతనాధ్యాయానికి నాందిగా ప్రధాని అభివర్ణిస్తూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు దేశ ప్రజల, ఆంధ్ర ప్రజల స్థైర్యానికి, ఆత్మ విశ్వాసానికి ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు.

ఆ తర్వాత ప్రధాని ఆహార పదార్థాలను పేదలకు పంచి పెట్టారు.

కాలువలలోకి నీరు వదిలే కార్యక్రమానికి ఆమె ప్రారంభోత్సవం జరుపుతున్నపుడు వన్నగా చినుకులు ప్రారంభమైనాయి.

జాతి పునర్విశ్వాసానికై భారత దేశం సాగిస్తున్న కృషిలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రముఖ నిదర్శనమని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు.

ఈప్రాజెక్టుద్వారా గరిష్ఠప్రయోజనం పొందే నిమిత్తం అదనపు కాలువలు ఏర్పడుటకు ఎంతమేరకు అవకాశం ఉన్నదీ కేంద్ర ప్రభుత్వం పరిశీలించగలదని ఆమె చెప్పారు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కామరాజ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని పత్వరంగా పూర్తి చేయడానికై అదనపు నిధులు మంజూరుచేయాలని ప్రధానికి విజ్ఞప్తిచేసారు.

కాలువలలో వదలిననీరుకు వెంటనే ఉపయోగించుకోవలసినదిగా రైతులను ఆయన కోరారు.

నదీజలాలవినియోగానికి సంబంధించి, శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీమ్ అవార్డు ప్రకారం కేటాయించిన పరిమితి మించి ఆంధ్ర ప్రదేశ్ ఒక్క బొట్టు నీరు కూడా ఎక్కువగా ఉపయోగించుకోవడంలేదని ముఖ్యమంత్రి వక్కాణించారు.

శ్రీమతి ఇందిరాగాంధీ హైదరాబాద్ నుండి విమానంలో నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చారు. కాలువలకు నీరు వదలే సందర్భంగా ఏర్పాటైన సభకు స్త్రీలు, పురుషులు, పిల్లలు అధిక సంఖ్యలో హాజరైనారు. వారిలో చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చినవారు లక్షమంది ఉన్నారు.

ప్రధాని ఇందిరాగాంధీకి బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతులు స్వాగతమిచ్చిన దృశ్యం.

కరువుభత్యా సమస్యపై వచ్చేనెల 11వ తేదీన కేంద్ర సిబ్బంది సమ్మె

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు. యన్. ఐ)

కరువుభత్యా సమస్యపై సిబ్బంది ప్రతినిధులతో జరిపే చర్చలు త్వరలో పూర్తిచేయాలనీ, లేని పక్షంలో వచ్చే నెల 11వ తేదీ ప్రాంతంలో ఒక రోజు లాంఛనంగా సమ్మెచేయవలసి వస్తుందని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. యస్. గానమ్ నేడు కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేసారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిన్న ఇక్కడ ప్రధాని నివాసగృహం ముందు జరిపిన ప్రదర్శన, ఆ తరువాత జరిగిన సమావేశంలో చేసిన సమీక్షించిన తరువాత పత్రికా విలేకరులతోమాట్లాడుతూ శ్రీ గానమ్ పై విధంగా చెప్పారు.

సిబ్బంది ప్రతినిధులతో ఈవిషయమై చర్చలు జరుపడానికి ప్రధాని ఇందిరాగాంధీ సంసిద్ధత తెలియజేసిన విషయం ప్రస్తావించి ఆయన ఇంకా ఇలా అన్నారు:-

"సిబ్బంది ప్రతినిధులతో చర్చలు జరుపుతామని లోగడ కూడా ఇలాగే వాగ్దానాలు చేసి నెలల తరబడిగా కాలం గడిపి చివరకు చర్చల ప్రతిపాదనకు స్వస్తి పలికి "కాలదోషం"పట్టే వరకు జాప్యం చేసారని, రెండు కిస్తుల కరువుభత్యం ఇప్పటికే బాకీపడినది కాబట్టి సిబ్బంది ఆందోళన పడుతున్నారనీ, ఇంకా ఆలస్యం జరిగితే ప్రభుత్వపై ఖరీ పట్ల నిరసనగా కేంద్ర ప్రభుత్వోద్యోగులందరూ సెప్టెంబర్ 11వ తేదీన ఒకరోజు లాంఛనంగా సమ్మెచేయడం తప్ప మరో మార్గంలేదు.

నక్సల్‌బారీ తీవ్రవాదులు లొంగిపోవడానికి ప్రయత్నిస్తున్న సూచన

కలకత్తా, ఆగస్టు 4 (పిటిఐ)

నక్సల్‌బారీ తీవ్రవాద నాయకులు, పోలీసులకు లొంగిపోవడానికి ప్రయత్నిస్తున్న సూచనలు ఉన్నవి.

ఈ నాయకుల పథకాన తెలియజేసిన కొన్ని ప్రతిపాదనలను డార్జిలింగ్ జిల్లా పోలీసు అధికారులు పరిశీలిస్తున్నట్టు అధికార వర్గాలద్వారా తెలిసినది. అయితే నక్సల్‌బారీ ప్రాంతంలో దాడుల సందర్భంలో ఎత్తుకొనిపోయిన 11 తుపాకులను తీవ్రవాదులు వాపసు చేయనిదే ప్రభుత్వం ఎట్టి ప్రతిపాదనను అంగీకరించదని అధికార వర్గాలవారు చెప్పారు.

ఇటీవలి సంఘటనలను పురస్కరించుకొని నక్సల్‌బారీ ప్రాంతంనుండి తరలివెళ్ళిన ప్రజలు తమ స్వగ్రామాలకు తిరిగివస్తున్నారనీ, వారిలో భయసందేహాలు తొలగిపోయినవనీ, గ్రామాలలో రైతులు వ్యవసాయం పనులు తిరిగి ప్రారంభించారనీ, సిలిగిరినుండి అందిన సమాచారాన్నిబట్టి తెలిసినది.

మధ్యప్రదేశ్‌లో 25 మంది మంత్రుల ప్రమాణస్వీకారం

భోపాల్, ఆగస్టు 4 (పి.టి.ఐ)

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసేతరమంత్రివర్గానికి చెందిన మరో 25మంది సభ్యులు నేడు ప్రమాణస్వీకారం చేశారు. దీనితో మధ్యప్రదేశ్ కొత్త మంత్రి వర్గంలో సభ్యుల సంఖ్య 31 అయింది.

జీతాలలో తగ్గింపునకు నిర్ణయం

భోపాల్, ఆగస్టు 4 (యు.ఎన్.ఐ)

తమ జీతాలలో కొంత భాగాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకోవడానికి మధ్యప్రదేశ్ మంత్రులు అంగీకరించినట్టు ముఖ్యమంత్రి శ్రీ గోవింద్ నారాయణ్ సింగ్ నేడిక్కడ ప్రకటించారు.

కేబినెట్ మంత్రులు నెలకు 100 రూపాయలు, స్టేట్ మంత్రులు 70, ఉపమంత్రులు 50 రూపాయలమేరకు తగ్గించుకోవడానికి అంగీకరించారు.

హెచ్. ఎమ్. టి. ఫ్యాక్టరీకి ప్రధాని ప్రారంభోత్సవం

పారిశ్రామిక అభివృద్ధికి యంత్రపరికరాల ఉత్పత్తి గీటురాయని ఉద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

ఈ సంవత్సరం వర్షాభావం ఉండదనే సూచనలకు తోడు, పారిశ్రామిక రంగంలో ఉత్సాహం నెల్పించడానికి ప్రభుత్వం గైకొన్న చర్యలవల్ల, ఆర్థికంగా ప్రస్తుతపు క్లిష్టత నుండి రెండు రోజులవడం ఇప్పుడు ప్రారంభంకావాలని ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీ నేడిక్కడ చెప్పారు.

ఆర్థికరంగంలోఏర్పడిన సంక్షోభాన్ని పూర్తిగా ప్రజానీకం అర్థం చేసుకొనడం అంతమలభంకాదనీ, ధరలు పెరిగిపోతున్నాయని మాత్రం వారికి తెలుసుననీ, అదే ఇది ఆర్థికసంక్షోభంలో కేవలం ఒక అంశమనని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తిపెరుగకపోవడమే ధరల పెరుగుదలకు ముఖ్యకారణమని రచణ వ్యయం పెరుగుదల రెండవ కారణమని చెబుతూ, మన దూరాభాగాన్ని కలిగించడానికి కాచుకుని ఉన్న పనిని ఇరుగు పొరుగు "మిత్రరాజ్యాల"పుణ్యమే దీని కంతా కారణమని ఆమె అన్నారు.

హిందుస్థాన్ మెషీన్ టూల్స్ సంస్థ కాయారు ఇదవ కర్మాగారాన్ని నేటి సాయంత్రం ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో ప్రసంగిస్తూ ప్రధాని పై విధంగా పేర్కొన్నారు. ఈ సందర్భంలో పర్వాతుల నిమిత్తం కేంద్ర పారిశ్రామికాభివృద్ధి వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహ్మద్ లధ్యక్షత వహించారు.

హిందుస్థాన్ మెషీన్ టూల్స్ సంస్థ ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో సమస్థపంలమైన నిర్వహణ క్రింద ఉన్న సంస్థలలో ఒకటని ప్రధాని ప్రశంసించారు. ఏజాతి అయినా ఆర్థికంగా ఎదిగి ఎంతమేర స్వయం పోషకత్వ స్థాయికి చేరకపోవడానికి మెషీన్ టూల్స్‌ను తయారు చేయడమన్నది గీటురాయి వంటిది. ఈ విధికి హెచ్. యం. టి. సంస్థ నాందిపలికినది. హెచ్. యం. టి. పై స్థ స్వయం శక్తిపై అభారపడి ప్రతి సంవత్సరం ఒక కొత్త ఫ్యాక్టరీని స్థాపిస్తున్నదని ఆమె ప్రకటించారు.

దేశంలో అనావృష్టి పరిస్థితులు తలెత్తుతున్నట్టయితే, ఆహార ధాన్యాల దిగుమతి పెంచవలసి వస్తుందని ఆమె హెచ్చరించారు. పారిశ్రామికోత్పత్తి లక్ష్యం 100కి 50 పంతులు పెరగవలసి ఉండగా 1966-67 సంవత్సరంలో అనావృష్టివల్ల ఆహారోత్పత్తిలో మాత్రమే కాక చెరకు, నూనె గింజలు, ప్రత్తి, ఇనుము, బొగ్గువంటి ఖనిజాల పంటల ఉత్పత్తి కూడా తగ్గిపోయినది. వ్యవసాయదారుల ఆదాయం తగ్గినపుడు పారిశ్రామిక సరుకుల జోరు తగ్గిపోరు. అందువల్ల అన్ని సరుకులగిరాకీ పడిపోయింది. రైల్వేల ద్వారా సరుకుల రవాణాతగ్గింది. బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ఉత్పత్తి కూడా తగ్గిపోయింది. వ్యవసాయి, పారిశ్రామిక రంగాలమధ్య అవినాభావసంబంధంఅంటే ఏమిటో ఇప్పుడు గ్రహించవచ్చు అని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు.

పారిశ్రామికరంగాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గతసంవత్సరంలో దిగుమతుల విధానాన్ని సులభతరంచేసి, రంగప్రవేశాన్ని సడలించినదనీ, అయితే పరుగెడుతూ రెండవసంవత్సరం కూడా అనావృష్టివల్ల పై చర్యలవల్ల ఆశించిన ఫలితాలు సమకూరలేదని ఆమె చెప్పారు.

పశ్చిమ ఇతర ప్రాంతాలలో అనావృష్టి ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితి పూర్తిగా అర్థంచేసుకోవడం కష్టమనీ ఆగ్నిప్రమాదంలో సర్వం పరిశుభ్రమైనట్టి యిన దృశ్యం ఎట్లుంటుందో అక్కడ పరిస్థితిఅట్లు ఏర్పడిందని ఆమె చెప్పారు.

అనావృష్టిపరిస్థితి ఈసంవత్సరం ఇంత వరకు పరిస్థితులు సంతృప్తికరంగాఉన్నాయి. గుంటూరు జిల్లాలో అక్కడక్కడ కురుస్తూండడం ప్రారంభంలో ఈ సంవత్సరం పంటపై ఆశలు రేపినాయి. అయితే మూడు నెలలలో అనావృష్టి ఆందోళన కలిగిస్తున్నది. అయితే గత సంవత్సరం పంటలు సరిగా పండినందువల్ల మన సమస్యలన్నీ పరిష్కారం అయినట్లు కాదు. అనావృష్టి, దుర్భిక్షం ఆర్థికరంగంలో క్లిష్ట పరిస్థితులవల్ల ఏర్పడిన ప్రతికూలతలు సమకూడిపోయాయి. అందుకు అనుగుణంగా ఈ సంవత్సరం కొన్ని రంగాలలో 1964-65 సంవత్సరం కాలాన్నాయని చెరుగుబాటు అనేక ఇతర రంగాలలోకూడా అనావృష్టి ఉన్నట్టున్నాయి అని ఆమె వివరించారు. ఆర్థిక పరిస్థితిమీద చెరుకోవడం కష్టమైనప్పటికీ ఆర్థికపరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయనీ, పారిశ్రామికరంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం పెక్కు చర్యలు గైకొన్నదని ప్రధాని చెప్పారు.

ఈ మార్పుతో, హెచ్. యం. టి. ఉత్పత్తిచేసే యంత్రాలకు గిరాకీ పెరుగుతుందనీ, హెచ్ యం.టి. సంస్థలోనూ, ఇతరత్రాకూడా అవిశ్రాంత వాతావరణం తొలగిపోతుందని నిస్సందేహంగా చెప్పవచ్చునని అన్నారు.

సభకు హాజరైనవారిలో ఎక్కువ సంఖ్యలోఉన్న కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, పారిశ్రామిక రంగంలోని నిపుణులైన కార్మికులు జాతిఅభివృద్ధి కృషిలో ప్రముఖపాత్ర నిర్వహిస్తారనీ, దేశాన్ని అభివృద్ధి పరచడానికి వారు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ప్రధాని చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహ్మద్ మాట్లాడుతూ, పారిశ్రామిక రంగంలో మందకొడితనం ఫలితంగా పర్వడినిరాశా, నిర్వృపాలు పార్లమెంటుతోసహాయాపన్నందర్శిస్తిని

(మిగతా 6వ పేజీలో)

జలాల విడుదల సందర్భంగా 400 మంది ఖైదీలకు విముక్తి

విజయపురి ఆగస్టు 4 (యు. ఎన్. ఐ)

నాగార్జునసాగర్ ప్రాజెక్టునుండి నీరు విడుదల చేయడం సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో 400 మంది ఖైదీలను విడుదల చేస్తూ మరో 1500 మంది శిక్షలు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నేటి విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విషయాన్ని ప్రకటించారు.

1958లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంలో కూడా ఈ విధంగా చేశారు.

ఆంధ్రులు బియ్యం ఇవ్వడం లేదనేభావంకొన్ని రాష్ట్రాలలో ఉన్నదని ప్రధాని వ్యాఖ్య

("ఆంధ్రభూమి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

ప్రాజెక్టులలో రాష్ట్రాలకు గల హక్కును ఎవ్వరూ నిరాకరించలేరని, అయితే, తమ కోరికల గురించి ఒత్తిడి చేసేముందు కేంద్రానికిగల సమస్యలను గూడా దృష్టిలో పెట్టుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి సాయంత్రం ఇక్కడ కాంగ్రెస్ శాసన సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

కేంద్రంపరిమితులు, అవసరాలు కొన్నిటికి ఉన్నాయి. ముఖ్యంగా గత మూడు సంవత్సరాలనుండి దేశాభివృద్ధి స్తంభించిపోయింది. అయితే ఇవి ప్రజాశేకలలో లోప పడ్డ కాదు. పరుగనగా రెండు సంవత్సరాలనుండి ఏర్పాటాయి. కనుక ఏర్పడడమే దీనికి కారణం అని ఆమెఅన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని నిగుడు ధాన్యాలు ఇతర రాష్ట్రాలకు [illegible] తనకు కనిపించిందని ఆమె శాసన సభ్యులతో అన్నారు. కేరళలోని తీవ్ర ఆహారపరిస్థితిగురించి ఆమె శాసన సభ్యులకు గుర్తుచేస్తూ వారిని కష్టాలకు ఆదుకోవాలని ఆమె సూచించారు.

ఆహారం, ప్రాజెక్టుల కరణ నిధులు రైతు ప్రజలు నేడు దేశానికి అవసరమని, ప్రజలలో నీలం కొరవడితే, ప్రాజెక్టులు వేలాది ఇతర వస్తువులవల్ల ప్రయోజనమేమిటి? ఆమె ప్రశ్నించారు.

దురుగ్రస్తులతోసరిహద్దులుఉండడం వల్ల దేశంగతనంగా ఆహార ధాన్యాలు రవాణా కావడాన్ని అరికట్టటంలో గల ఇబ్బందులను గురించి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

దేశశేయస్సు దృష్ట్యా నాగార్జునసాగర్ ప్రాజెక్టును త్వరితగతిని పూర్తి చేయటానికై అదనంగా ఆర్థికసహాయం చేయాలని ప్రణాళికాసంఘాల నాయకులు ప్రధాని నెమర్పించిన విజ్ఞాపనపత్రంలో [illegible]

పోప్‌పాల్ మాస్కో సందర్శించే సూచన

హాలెండ్ సిటి, ఆగస్టు 4

పోప్‌పాల్ మాస్కో సందర్శించి వచ్చునని ఇక్కడ ఎదంతిగా ఉన్నది. అయితే ఇది అధికారికంగా ధృవపడలేదు.

చెరకు ధరను పెంచుతూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన

చక్కెర అధికోత్పత్తికి గైకొనునున్న చర్యలపై రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (పి. టి. ఐ)

చక్కెర అధికోత్పత్తి సమస్యపై ప్రభుత్వం అవలంబించనున్న విధానంపై త్వరలోనే ప్రకటన చేయనున్నట్టు ఆహార వ్యవసాయశాఖలో స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే పై విషయాన్ని సూచనప్రాయంగా తెలియచేశారు.

ఏకకాలం చక్కెర ఉత్పత్తి చేసే అనేక రాష్ట్రాలలో 1967-68 సంవత్సరంలో చక్కెర ఉత్పత్తిని అర్థవంతం చేయడానికై తైలధరను ప్రోత్సహించడానికి చెరుకు ధరను పెంచడం మొదలైన చర్యలు ప్రభుత్వం పై కొంటుంది.

దేశంలో ప్రస్తుతం చక్కెర [illegible] పరిస్థితి [illegible] విధానాన్ని [illegible] ప్రతి [illegible] తెలుస్తున్నదని ఆయన చెప్పారు. ఏప్రాంత పరిస్థితి ఇంకా ముందు [illegible] సమాధానం చెబుతూ ఆహార వ్యవ

(మిగతా 6వ పేజీలో)

గోదావరి నీటిమట్టం మరో రెండు అడుగుల పెరుగుదల

హైదరాబాద్, ఆగస్టు 4 (పిటిఐ)

గోదావరి నీటిమట్టం గత 24 గంటల్లో ఇంకా రెండు అడుగులు పెరిగింది. ఇప్పుడు ధవళేశ్వరం ఆనకట్టపై నీటిమట్టం 11 అడుగులు ఉన్నది. రైల్వే వంతెనవద్ద లోతు 57 అడుగుల 3 అంగుళాలు రాజమండ్రి నుండి ఎగువ గోదావరిలో మానవరం, భద్రాచలం వెళ్లే లాంచీలు రాకపోకలు నిలిపివేస్తూ రాజమండ్రి సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ఉత్తర్వు జారీ చేశారు.

కేంద్రమంత్రుల జీతాలు తగ్గించే యోచనలేదు

రాజ్యసభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 3 (యు.ఎన్.ఐ)

కేంద్రమంత్రుల జీతాలనుగాని, అలవెన్సులనుగాని తగ్గించేప్రతిపాదనలేదని హోంమంత్రి శ్రీవై. బి. చవాన్ నేడు తెలియజేశారు.

కేంద్రంలో క్యాబినెట్ మంత్రులకు నెలకు సగటున అయ్యేఖర్చు 4,242 రూపాయలు. అయితే వారినివ్యయతలకు, నిల్వచేసే కారులకు, సెక్రటేరియట్‌కు, నిల్వచేసికి, పై ద్యోగులపాయాలకుఅయ్యే ఖర్చులు ఇందులోకలవలేదు.

పర్యటనలకు, ఇతరత్రాఅయ్యేఖర్చు అనుకూడా ఇంట లో కలపాలని శ్రీ రాజీ నారాయణ్ అన్నారు.

శ్రీ రాజ్ నారాయణ్ ప్రతిపాదన ఆసక్తుంజనమైనదనీ, ఆ ఇతర ఖర్చులు మంత్రులకొరకై కావలసినవని, వాటి వివరాలకొరకై ఖర్చుపెడుతున్నారని శ్రీ చవాన్ తెలియజేశారు.

సవత్సరానికి క్యాబినెట్ మంత్రులకు 967,176 రూపాయలు, స్టేటు మంత్రులకు 7,74,768 రూపాయలు, ఉపమంత్రులకు 4,81,920 రూపాయలు మొత్తం ఖర్చవుతున్నది.

పంచాంగం

శనివారం, ఆగస్టు 5

స్వస్తిశ్రీ శాంద్రమాన ప్లవంగనామ సంవత్సర ఆషాఢ కృష్ణచతుర్దశి. ఉదయం గం 10-05 నిం॥ వరకు. తదుపరి అమావాస్య. పుష్యమి. రాత్రి గం. 3-20 నిం॥ వరకు తర్వాత ఆశ్లేష. వర్జ్యం ఉదయం 11-54 నిం॥ నుండి మధ్యాహ్నం గం 1-37 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము. ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రియతములకూ, స్పెక్యులేషన్‌కూ, వ్యాపారపు ఒప్పందములకూ విలువైన వస్తువులు కొనుగోలు నకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత నాటక, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ శుభము కాదు.

వ్యాపారరంగం - సూనెలు నూనెగింజలు, ప్రత్తి, జనపనార, యథాతథముగా నుండును. పెండి, బంగారము, స్టాకులు, షేర్లధర తగ్గును.

ఆంధ్రభూమి

శనివారం, 5 ఆగస్టు 67

ప్రజాస్వామ్యపు మూలసూత్రాలు

పాకిస్తాన్‌కు ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని ఆయుధాలను అమ్మడం జరగదు అంటూ పశ్చిమజర్మనీ అధ్యక్షులు లోగడ మనకు ఇచ్చిన హామీని ధ్రువపరుస్తూ పశ్చిమజర్మనీ మంత్రివర్గం కొన్నిరోజుల క్రితం ఒక తీర్మానం చేసినట్లు మన విదేశాంగ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ఒక ప్రకటన చేశారు

ఈ ప్రకటనతో మనదేశం పశ్చిమజర్మనీ ప్రభుత్వానికీ, శ్రీ చాగ్లాకూ కూడా చాలా రుణపడింది. అందులో సందేహం పాడు ఉందన్నమాటే తప్ప ఈ ప్రకటన చాలా అమూల్యమైనది. గతజలసేతుబంధనం అనే సామెతకు ప్రత్యక్ష తార్కాణమిదే. లభించవలసిన వారికి అవసరం తీరా అన్ని వస్తువులూ లభించిన తర్వాత ఇప్పుడీ హామీ ఇచ్చారు ఇది మనకు బాగా ఓదార్పును కలిగించాలి మరి. ఈ హామీని ఆయుధాల సరఫరా తర్వాతకాక పశ్చిమజర్మనీ ముందే ఇస్తే బాగుండేదని మనం భావించవచ్చు. కాని మనదేశ ప్రజలపట్ల మన ప్రభుత్వమే అలా వ్యవహరించనప్పుడు మరెవరో అలా వ్యవహరించాలని ఎలా ఆశించగలము? అందుకే మన ప్రభుత్వానికి పశ్చిమజర్మనీ ప్రభుత్వ తీర్మానము తగు సంతృప్తిని కలిగించే ఉండాలి.

పశ్చిమజర్మనీ ప్రభుత్వంపై ఎవ్వరూ ఫిర్యాదు చేయడానికి అవకాశం లేదు. ఆధునిక దౌత్యమర్యాదలకు పూర్తిగా అనుగుణంగానే వారు వ్యవహరించారు ఆయుధాల అమ్మకం పశ్చిమరాజ్యాలలో నేడు సాధారణ వ్యాపారంక్రింద పూరినది. పైగా అవి స్వేచ్ఛా వాణిజ్యంకల దేశాలాయె. ప్రైవేట్ వ్యాపారుల స్వేచ్ఛను ఎవరు అరికట్టగలరు? ఆ దేశాల సంఘ, జీవన ప్రమాణాలు పడిపోకండా ఉండటానికి ఆయుధోత్పత్తికర్మాగారాలు పనిచేస్తూఉండటం అవసరం. ఈ ఆయుధాలకు వర్ధమానదేశాలలో మంచి గిరాకీ ఉన్నది. గిరాకీని పదులుకోవడానికి ఎవ్వరూ ఇష్టపడరు

అంతర్జాతీయ ఆయుధాల మార్కెట్‌లో లోపుపాతులన్నీ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌కు తుణ్ణంగా తెలుసు. పైగా నీతి నియమాలనే పట్టింపులు లేకపోవడం ఆయనకు అదనపు సౌకర్యం ఆయనకు కొన్ని నిర్దిష్టలక్ష్యాలు ఉన్నాయి సైద్ధాంతిక పట్టుదలలు అనవసరం. పశ్చిమ రాజ్యాలవారికి పూర్తిగా పరిపోయిన గ్రాహకుడు ఆయనే ఈ కారణానే ఆయన ఒకవంక అమెరికాతో మరోవంక కమ్యూనిస్టుచైనాతో, పశ్చిమయూరప్ దేశాలతో అరబ్ దేశాలతో. తుదకు రష్యాతో కూడా ఏకకాలంలో మైత్రి నెరపుతున్నారు ఆయన అనేక దేశాలలో ఆయుధాలు ఖరీదు చేస్తున్నారంటే, అనేక దేశాలవారు ఆయనకు ఆయుధాలు అమ్ముతున్నారంటే ఆశ్చర్యపడవలసినపనిలేదు.

మరి మనసంగతేమిటి? సిద్ధాంతాల పేరిట ప్రతివారికి అవకాశం దొరికినప్పుడల్లా హితబోధలు చేయడం మనకు సరదా. ఇది ఆత్మసంతృప్తినిస్తుందేమో కాని లాభసాటిమాత్రం కాదు.

మనమాటలు వినడం మనకే సరదా గనుక మనం అతిగా మాట్లాడుతాము అణుశక్తిరంగంలో మనం సాధించిన అభివృద్ధి, కీలక ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం విషయంలో మనం సాధించిన అభివృద్ధి, ముఖ్యమైన ఫ్యాక్టరీల స్థాపనలో మనం సాధించిన అభివృద్ధి గురించి అనుదినం మనం టముకువేసి ప్రకటనలు చేస్తుంటాము దీనివల్ల నష్టమేకాని లాభంలేదు.

ప్రజాస్వామ్యమంటే ఊరకే ప్రసంగాలుచేయడమనే దురభిప్రాయం మనకు ఉన్నది. పై కీలకమైన సమాచారాన్నిగురించి రోజూ ప్రకటనలు చేసే ప్రభుత్వమే దేశానికి ఏ విధంగాను హానికరంకాని సమాచారాన్ని ఇవ్వడానికి "దేశశ్రేయస్సు దృష్ట్యా" నిరాకరిస్తూ ఉంటుంది ఉదాహరణకు అవినీతికి సంబంధించిన సమాచారమే తీసుకుందాం ఇలా విలువలను తారుమారు చేసి విపరీతంగా వ్యవహరిస్తున్నారు

ఇటవలె మన రక్షణ పాటవాన్ని గురించి రక్షణ మంత్రిగారు ఒక ప్రకటనచేశారు ఎంత ఆకస్మికంగా ఎటువైపునుండి దాడి జరిగినా ఎదుర్కోగల రక్షణ పాటవాన్ని మనం సంపాదించామని ఆయనలన్నారు ఈ హామీఎంతో ఆనందాన్ని కలిగించే మాట నిజమే కాని ఈ వ్యయగానం అవసరమా? ఇది మనకు గైర్యాన్ని వ్యవధానికి చెబుతున్నారా? లేక విదేశాల వారికి హెచ్చరిక కోసమా? ఏదేమైనా అతిప్రచారం మాత్రం తగదు

ఊరకే ప్రకటనలు చేయడంకాక కార్యశూరత్వం చూపడం ప్రస్తుత కర్తవ్యం

హానోయ్‌కిచైనాశుష్కప్రియాలు, శూన్యహస్తాలు

జూలై 21వతేదీన "జెన్మిన్ జిహావో" అనే చైనా పత్రిక వియత్‌నామ్ యుద్ధంపై ఒక సంపాదకీయ వ్యాసం రాసింది. హినిన్‌హాలు ఆ వార్తా సంస్థ దానిని చైనా దేశంలోనూ, ఇతర దేశాలలోనూ విరివిగా ప్రచారంలోకి తెచ్చింది.

ఆ వ్యాసమంతా విషపూరితమైన అబద్ధాలతోనే నిండివుంది. వియత్‌నామ్ దేశభక్తులు సాధించే విజయాలన్నీ "టైర్మన్ మావోసే-టుంగ్ బోధించిన సిద్ధాంతాన్ని వ్యూహాన్ని, ఎత్తుగడలను అనుసరించడం మూలంగానే" నని చెప్పుకోడానికి ఆ పత్రిక ప్రయత్నిస్తోంది. నిజానికి ఘనత అంతా తమదే తెంచాలని చైనా వారు అనుకుంటున్నారు. ఈ వాదనలు పూర్తిగా అధారరహితమైనవి. మొదటి విషయం,ఉత్తర వియత్‌నామ్‌గాని, దక్షిణ వియత్‌నామ్ జాతీయవిమోచనసమితిగానిఅవలంబించే యుద్ధ వ్యూహానికి,ఎత్తుగడలకు, చైనా రెచార్మీ అనుభవమే అధారమని చెప్పడానికి వీలులేదు. చైనా తన దేశంలో ఉన్న అభివృద్ధి నిరోధక కొమింటాంగ్ ప్రభుత్వంతో పోరాడింది. వియత్‌నామ్ దేశభక్తులు అమెరికన్ యుద్ధ యంత్రాంగాన్ని ఎదుర్కొంటున్నారు. వియత్‌నామ్ సైనికులు అత్యంత ఆధునిక ఆయుధాలుగల శత్రువుతో పోరాడుతున్నారు. అంతేగాక భౌగోళిక, వాతావరణ పరిస్థితులలో చైనాకు. వియత్‌నామ్‌కు పూర్తి విభేదంవుంది. చైనాలో దక్షిణపు కొసను తప్ప మిగతా పోట్లదాదాపు అడవులులేవు. అది చాలాపెద్ద పెద్ద పట్టణాలుగల మైదాన దేశం, వియత్‌నామ్ అలాకాదు. దేశంలోని భూభాగంలో చాలాభాగం కారడవులతోను, చిత్తడి నేలలతోనూ, పర్వతాలతోను నిండివుంది. వియత్‌నామ్ దేశభక్తులు సాధించిన విజయాలకు కారణం వారు ప్రదర్శించే ధైర్యసాహసాలు, పట్టుదల, అసాధారణమైన యుద్ధ వ్యూహము ఎత్తుగడలు మాత్రమేగాని మరొకటి కాదు. పాత, కొత్త వలసవాదులతో గత 25 వంసత్సరాలుగా స్వతంత్రంగా పోరిస్తూవున్న పోరాటంలో వియత్‌నామ్ వాయకులు స్వయంగా రూపొందించుకున్న వ్యూహము, ఎత్తుగడలే అవి.

"జెన్మిన్ జిహావో" పత్రిక శానుపదే పదే పాడుతున్న "అమెరికన్‌సామ్రాజ్యవాదం పాస్తవానికి కాగితంపులి" అనే పాటనే తిరిగిపాడుతోంది. కాని, ఆ పులి కోరల మూలంగానూ గోళ్ళ మూలంగానూ చాలా దేశాల ప్రజలు బాధలు పడుతున్నారనేది అందరికీ తెలిసిన విషయమే. అలాంటి తెలివితక్కువ ఉత్ప్రేక్షలు ఒకే ఒక లక్ష్యాన్ని తెలియజేస్తాయి. అమెరికన్ సైనిక వాదులకు వ్యతిరేకంగా చురుకైన చర్యలను తీసుకొనడానికిగల అయిష్టతను తెలియజేస్తాయి. తమ విరోధితనాన్ని కప్పిపుచ్చుకొనడానికి ఉపయోగపడతాయి. అమెరికా తమ ఆకాశ సరిహద్దులను సముద్ర సరిహద్దులను అతిక్రమించినందుకు చైనా ఇప్పటికి కొన్నివందల తీవ్ర హెచ్చరికలను చేసింది.

మాటలతో లాభంలేదు

ఫ్రెంచి వార్తాసంస్థ ఇటీవలవ్యాఖ్యానించినట్టు పెకింగ్ ప్రభుత్వంవియత్‌నామ్ ప్రజలను బలపరుస్తూ సాగనైన మాటల నుపయోగించి ఆచరణలో వియత్‌నామ్ యుద్ధానికి దూరంగా వుండాలనే కోరుతోంది. వాషింగ్టన్ నుంచి వెలువడే "డైలీ న్యూస్" అనే అమెరికన్ పత్రిక ఇలా రాసింది. "వియత్‌నామ్ ప్రజలను మావో సే-టుంగ్ బలపరుస్తాడనేభయం అమెరికన్ యుద్ధకార్యాలయానికిలేదు" ఎందులేతనంటే చైనా కాల్బలసైన్యం, విమాన సైన్యం, నౌకా సైన్యంరెండు వ్యతిరేక ముఖాలుగా చీలిపోయి వున్నాయి.

మావో అనుయాయులు, అధికారాన్ని తమ హస్తగతంచేసుకునే ప్రయత్నంలో దేశాన్ని అల్లకల్లోల స్థితిలో పడదోశారు. వారికిప్పుడు వియత్‌నామ్ ప్రజల న్యాయమైన పోరాటానికి సహాయంచేయడంకంటె అవసరమైన పనులు చాలా వున్నాయి. వియత్‌నామ్ సరిహద్దునే వుండిగనక దురాక్రమణకు వ్యతిరేకంగాపోరాడే ఆప్రజలకుసైనికాలాలా పవోయం చేయగలదు. చేసివుండవచ్చు కూడ.

పెకింగ్ ప్రభుత్వం,వియత్‌నామ్ ప్రజలకు నిజమైన, తగినంత సహాయాన్ని చేయకుండా తప్పించుకుంటోంది. అయినప్పటికీ వియత్‌నామ్ దేశభక్తులుశత్రువుపై అంతరంతరు గట్టి దెబ్బలు కొడుతున్నారు. దానికి కారణం వియత్‌నామ్ దేశభక్తులకు సోవియట్ యూనియను, ఇతర సోదర సోషలిస్టు దేశాలూ చేస్తున్న సర్వతోముఖ సహాయమే. వియత్‌నామ్ డెమొక్రాటిక్ రిపబ్లిక్‌పై అమెరికన్ విమానదళం, జెట్ మిగ్ విమానాల మూలంగానూ, భూమిమండి గాలిలోకి ఎగురవేయబడే క్షిపణుల మూలంగానూ ఆధునిక విమాన విధ్వంసక ఫిరంగుల మూలంగానూ, సకధ్వనిదీ అయిన విమాన రక్షణ పర్వాట్ల మూలంగానూ ఎక్కువగా నష్టపోతోందని అమెరికన్ పత్రికలు సహితం అంగీకరించవలసివస్తోంది. వియత్‌నామ్ ప్రజలకు ఈ బలీయమైన ఆయుధాలను ఇచ్చిన దెవరు? చైనా ఇచ్చిందా? కాదు. సోవియట్ యూనియనే ఇచ్చింది. "వియత్‌నామ్‌లో మనం ప్రధానంగా ఎదుర్కొనవలసి వస్తున్నది రష్యా సహాయాన్నే"అని"వాషింగ్‌టన్‌పోస్ట్" అనే అమెరికన్ పత్రిక, వియత్‌నామ్ యుద్ధంలో అమెరికన్ నష్టాలను గురించి వ్రాసిన ఒక వ్యాసంలో పేర్కొంది.

వాస్తవాలను తారుమారు చేయడానికి పీకింగ్ ప్రభుత్వంచేసే ప్రయత్నాలు ఏ విధంగానూ దాని బలాన్ని తెలియజేయవు. తద్విరుద్ధంగా అవి దాని బలహీనతను, భయాన్ని, మావోమురా నాయకత్వం అనుసరించే కపట విధానాన్ని మాత్రమే బట్టబయలుచేస్తాయి. మావో, ఆయన ముఠా నమ్మదగిన మిత్రులుకారని ఆసియా ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల ప్రజలువారాటికి బాగా తెలుసు కుంటున్నారు. అబద్ధ ప్రచారపు స్టంటులు ఏవి కూడ వారి అభిప్రాయాలను మార్చజాలవు.

[నోవోస్తీ వార్తా సంస్థ]

భూసంస్కరణలపై ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు

కేంద్ర వ్యవసాయమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు.ఎన్.ఐ)

భూసంస్కరణలకార్యక్రమంఅమలు జరపడానికై గైకొనవలసిన చర్యలను గురించి చర్చించే నిమిత్తం రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలని సంకల్పించినట్టు కేంద్రఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ పార్లమెంటరీ సభ్యుల అనధికార సలహా, సమాలోచనల సంఘ సమావేశంలో ప్రకటించారు.

వివిధ రాష్ట్రాలలో భూసంస్కరణల అమలు జరుగుతున్న పరిస్థితిపై కేంద్ర వ్యవసాయశాఖ సమగ్రమైన పరిశీలన జరిపిన అనంతరం ఈ సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయంలో ఇటీవల జరిగిన అభివృద్ధి దృష్ట్యా కమతాలపై విధించిన పరిమితిని పెంచాలని పలువురు సభ్యులు చేసిన సూచనలకు సమాధానమిస్తూ మంత్రి పై విధంగా అన్నారు.

వర్షాలు సవ్యంగా ఉంటే పథకంలో 1967-68 సంవత్సరంలో 10 కోట్ల టన్నుల ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేవిషయాన్నే నిన్నటి సమావేశం ప్రధానంగా చర్చించింది.

162 లక్షల ఎకరాల భూమిలో, పంటరాలులడి అధికంగా ఇచ్చే విత్తనాలను నాటాలని, 80 లక్షల ఎకరాలలో ఎక్కువ పంటలు పండించాలని సంకల్పించటం జరిగింది.

30 నుండి 35 లక్షల ఎకరాల భూమికి మైనర్ ఇరిగేషన్ ద్వారా గట్టి పదుపాయం కల్పించాలని కార్యక్రమం రూపొందించడం జరిగింది. 126 లక్షల ఎకరాల భూమికి ప్రైవేటు రక్షణ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఈ వ్యవసాయ సంవత్సరం కాలంలో 23 లక్షల పంపుసెట్లను సరఫరా చేయాలనీ, ప్రభుత్వం ఖర్చుతో 400 గొట్టపు బావులు, ప్రైవేటు వ్యక్తుల ఖర్చుతో 22 వేల గొట్టపు బావులు. లక్షన్నర కట్టడపు బావుల నిర్మాణానికి కార్యక్రమం రూపొందించడం జరిగింది.

పొన్నూరు సహకార భూమితనఖా బ్యాంక్ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేఖరి)

నిడుబ్రోలు, ఆగస్టు 4

పొన్నూరు సహకార భూమితనఖా బ్యాంకు సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగిందిరానున్నపీసం॥లకుఈక్రిందిపాలకి వర్గం రేపుగ్రీవంగా రెయెన్నికలఅయినట్లు ఎన్నికల పర్యవేక్షణాధికారి సమావేశాధ్యక్షుడు లయిన శ్రీ ఎన్.సి.హెచ్. జోసెఫ్ ప్రకటించారు.

శ్రీ కె.ఎ.సి. చౌదరి అధ్యక్షులు, శ్రీ బోడం నాగిరెడ్డి ఉపాధ్యక్షుడు, శ్రీ ఇనగంటి రామస్వామికోశాధికారి, శ్రీయుతులు బాట్రగడ్డ విశ్వనాథం, తలశిల వీరయ్య. గోగినేని వీరయ్య కొల్లూరు సుబ్బారావు మూల్పూరు లక్ష్మయ్య, దాసరి రాజగోపాలరావు డైరెక్టర్లు.

శ్రీ జోసెఫ్ నూతన డైరెక్టర్లవిధి నిర్వహణను గురించి చెప్పి అనంతరం వందన సమర్పణ చేశారు.

దివిసీమ సహకార వ్యవసాయ సంఘాల అధ్యక్షుల సమావేశం

అవనిగడ్డ, ఆగస్టు 4

కేంద్ర ప్రభుత్వ సహకార వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ ఎ. సి. రేదివి సీమలో అమలుజరుగుతున్న సహకార వ్యవసాయ ప్రణాళిక కార్యక్రమాలనుపరిశీలించారు. ఈ సందర్భంలో ఆయన పాతపుపట్టాలి, గొల్లపాలెం, కమ్మనమోలు, భావదేవరపల్లి మందపాక గ్రామాలలోని మాగాణి భూములను, అవనిగడ్డ, పులిగడ్డ ఎదురుమొండి ప్రాంతాలలోని లంకభూములను సందర్శించారు. తర్వాత అయన పులిగడ్డలో జరిగిన సహకార వ్యవసాయ సంఘాల అధ్యక్షుల సమావేశంలో ప్రసంగించారు. సమావేశానికి శ్రీమండలివెంకట కృష్ణారావు అధ్యక్షతవహిస్తూ ట్రాక్టర్లు పంపుసెట్లు మొదలైన వ్యవసాయపరికరాలను కేంద్ర పౌసైటీద్వారా ఇచ్చి రైతులకు తోడ్పడాలన్నారు. రైతులు భూములకు దాపులలోఉండి వ్యవసాయం చేసుకొనడానికి వీలుగావారికోసం కొత్త గ్రామాలను ఏర్పాటుచేయడానికి గృహవసతి సదుపాయాలను ప్రవేశపెట్టాలని శ్రీ వెంకట కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. దివిసీమ వ్యవసాయ సహకార సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి. రామయ్య అతిథులకు స్వాగతంచెప్పి లంక భూములకు కూడా 50 యకరాల మేరకు పౌసైటీలను ఏర్పాటుచేసుకోనడానికి ప్రభుత్వం అంగీకరించేందుకు హర్షాన్ని ప్రకటించారు. సహకార సంస్థల జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ కె. సూర్యనారాయణ మాట్లాడుతూ సహకార వ్యవసాయ ప్రణాళికా పథకం అమలుకు రావలసిన ఆర్థిక వనరులు సమకూరేటట్టు చూడవలసిందని డైరెక్టరును కోరారు. డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ శ్రీరామమూర్తి తహసీల్దార్ శ్రీ పెద్ది రాజులు సమితి అధ్యక్షుడు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ కూడా ప్రసంగించారు.

సిద్దిపేట భూమి తనఖా బ్యాంక్ ఎన్నికలు

సిద్దిపేట ఆగస్టు 4

స్థానిక భూమి తనఖాబ్యాంకు ఎన్నికలు ఎలక్షన్ ఆఫీసర్ శ్రీఖాజామొయినొద్దీన్ అధ్యక్షతన జరిగినది ఈ క్రింది సభ్యులు డైరక్టర్లుగా ఎన్నికైనారు.

శ్రీ వి. మల్లారెడ్డి, ప్రతాపరెడ్డి చంద్రశేఖర్, మహేందర్ రెడ్డి ఖాజా మొయినొద్దీన్ మెకట గోపాల్ రెడ్డి రఘుపతిరావు, రఘోత్తమరెడ్డి, సూర్యనారాయణ.

అధ్యక్షులుగా శ్రీ వి. మల్లారెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ మహేందర్‌రెడ్డి కోశాధికారిగా శ్రీ చంద్రశేఖరరావు ఎన్నుకొనబడ్డారు.

కొఠారి కమిషన్ సిఫారుసులతో పూర్తి ప్రభుత్వ ఏకీభావం

కౌన్సిల్‌లో విద్యామంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 3

విద్యావిషయాలపై కొఠారి కమిషన్ నివేదిక లోని ఉపాధ్యాయుల హోదా, వేతనాలగురించిన అంశాలతో ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తున్నదని విద్యాశాఖమంత్రి శ్రీ టి. వి. రాజు పులు నేడు రాష్ట్రశాసనమండలిలో ప్రకటించారు.

అయితే నిధులకొరత సమస్యగా ఉన్నదనీ బాల్యవివాహాలకు కాలంలో పరిస్థితి మెరుగుపడవచ్చునని అప్పుడు కేంద్రసహాయం పెరగవచ్చు కూడా నిర్ణయం జరగవచ్చునని అయన ఆశాభావం వ్యక్తంచేశారు.

కొఠారికమిషన్ నివేదికపై సంబంధ గంటలసేపు జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చారు.

త్రిభాషాపథకం గురించి మాట్లాడుతూ, ఇది వివాదాస్పద సమస్యగా తయారైనదనీ, ఏ దశలో హిందీ, ఇంగ్లీషుభాషల బోధనను ప్రవేశపెట్టాలి అనేదే అసలుసమస్యలని అయనచెప్పారు హిందీ అధికార భాష కాకూడదని అంటున్నవారు కూడా దానిని అభ్యసిస్తున్నారని అయన అన్నారు.

ఈ కమిషన్ సిఫారుసులు ప్రస్తుత విద్యా విధానంలో కౌలికమైన మార్పులు లవసరమని సూచిస్తున్నప్పటికీ, అవి ఆదర్శవంతమైనవని ఆయన అన్నారు. నివేదిక రూపొందిస్తున్నప్పుడు ఈ కమిషన్ మనదేశ అవసరాలను, ఆకాంక్షలను బాగా గుర్తుపెట్టుకొన్నదని ఆయన అన్నారు.

మాతృ భాష ద్వారా బోధన జరిగి నప్పుడే శిశువు మనస్సు వికసిస్తుందని, విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలను కూడా మాతృ భాషలోనే బోధించాలని ఈ కమిషన్ అభిప్రాయపడిందని ఆయన చెప్పారు.

ప్రతిపక్షసభ్యులకు శ్రీ ఎ. రాఘవాచారి చర్చను ప్రారంభించారు.

శ్రీయుతులు ఎస్. రామకృష్ణయ్య, పి. శ్రీరామమూర్తి, ఎస్. టి. పి. కూచ్చాచార్యులు, ఎ. సోమప్ప, జె. ముత్యాలరెడ్డి, డి. ఎస్. సుబ్రహ్మణ్యం, వై. సి. రంగారెడ్డి, వి. రామారావు, సి. హెచ్. అజ్మయ్య మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

అసెంబ్లీ అమోదించిన ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల (ఎన్నికల వాయిదా) సవరణ బిల్లు 1967ను స్వల్ప చర్చతో కౌన్సిల్ అమోదించింది. ఈ బిల్లును మునిసిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ చెంచు రామానాయుడు ప్రవేశపెట్టారు.

విదేశాలలో భారత చేనేత వస్త్రాలకు ప్రచారం అవసరం

రోటరీ సమావేశంలో వి. కె. ధార్ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

గత బుధవారంనాడు అక్కడి రిట్జ్ హోటల్‌లో జరిగిన రోటరీ సభ్యుల సమావేశంలో చేనేతపరిశ్రమశాఖ డైరెక్టర్ శ్రీ వి. కె. ధార్ ప్రసంగిస్తూ భారతదేశంలో తయారయ్యే చేనేత వస్త్రాలకు నాడు హార్కెట్టులో మంచి గిరాకీ ఉండేదని ఇప్పుడు ఈ పరిశ్రమ పెక్కు ఇబ్బందులు సమస్యలను ఎదుర్కొంటున్నదనీ అన్నారు. మిల్లులు మరమగ్గాలనుండి ఉత్పత్తిఅయ్యేవస్త్రాల చేనేత పరిశ్రమలో తయారయ్యే వస్త్రాలు తట్టుకోనలేకుండా ఉన్నాయనీ. ఈపోటీ నుంచి చేనేత పరిశ్రమను రక్షణ కల్పించవలసిన అవసరంఎంతైనా ఉన్నదన్నారాయన.

కొన్ని రకాల వస్త్రాలను ఉత్పత్తి చేసే బాధ్యతను చేనేత పరిశ్రమకు అప్పగిస్తేనే ఈ పరిశ్రమ వర్ధిల్లడానికి అవకాశమేర్పడుతుందనీ, వస్త్రాల ఉత్పత్తికి సంబంధించిన విషయంలో ప్రభుత్వం పై విధంగా తన చర్యలు గైకొనాలనీ, శ్రీధార్ అన్నారు. విదేశాలలో భారత చేనేత వస్త్రాలపై మోజు తగ్గడానికి విదేశాలలోని మార్కెట్లలో ఇక్కడి చేనేత వస్త్రాల వ్యాపారం వెనుక పడడానికి అమెరికా జపాన్ దేశాలనుండి వచ్చే నకలు చేనేత వస్త్రాల కాకిడికూడ కారణమని ఆయన చెప్పారు. విదేశీ మార్కెట్లలో మన చేనేత వస్త్రాలకు వున్న పేరు ప్రఖ్యాతి నిలబెట్టుకొనడానికి విదేశాలలో భారత చేనేత వస్త్రాల గురించి అవిరళ ప్రచారం కొనసాగాలని దీనితోపాటు ఇతర వ్యాపార మెళకువలను కూడ అవలంబించాలని శ్రీ వి.కె. ధార్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో చేనేత పరిశ్రమికుల ద్వారా జరిగిన కృషి సాధించిన ప్రగతిని ఆయన ప్రస్తావించి ఇక్కడ 800 పైగా మరి సొసైటీలు రెండు ఎగ్జిక్యూటివ్ సొసైటీలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు.

రిచేట్‌ను రద్దుచేయవలసిందనీ చేనేత కార్మికులకు లాభం చేకూర్చడానికి వీలుగా ప్రావిడెంటు పథకం, మార్కెటింగ్ సబ్సిడిలాంటి పథకాన్ని ప్రవేశపెట్టవలసిందనీ రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిందనీ ఈ సిఫార్సు ఇతర రాష్ట్రాలకు నచ్చలేదని ఆయనఅన్నారు చేనేత వస్త్రాలను ఖరీదుచేసి తద్వారా చేనేత శ్రామికవర్గాలను ప్రోత్సహించవలసిందని అయన విజ్ఞప్తి చేసారు.

చేనేత పరిశ్రమ ద్వారా శిల్క, ఉన్ని వస్త్రాల ఉత్పత్తికి కృషి ప్రారంభమైనదన్నారు. తర్వాతఆయనరోటరీసభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పారు.

సమావేశానికి రోటరీ అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ జీ అధ్యక్షత వహించారు. రోటరీ సభ్యుడు వఠీ శ్రీధార్‌ను సభికులకు పరిచయంచేసారు. అంతకు ముందు రోటరీక్లబ్ కార్యదర్శి శ్రీ ఎ. నరసింహారావు క్లబ్ ప్రకటనలు చేసారు. శ్రీ టి వి.జి. నాయుడు వందన సమర్పణ చేసారు.

ప్రజావాణి

మరమగ్గాల ప్రవేశంలో కాలయాపన కూడదు

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత పారిశ్రామికులకు సక్రమంగా పట్టిల్లని విధంగా మరమగ్గాలను క్రమేణా ప్రవేశ పెట్టాలని. ప్రవేశ పెట్టనున్న మరమగ్గాలను కూడా చేనేత సహకార సంఘాలకే అప్పగించాలని రాష్ట్ర మంత్రివర్గం మరొకసారి తేది 18-6-67 న నిర్ణయం గైకొన్నది. పేద చేనేత కార్మికుల యందు ప్రభుత్వము ఈ మాత్రము సానుభూతి కలిగియున్నందుకు సంతోషించ వలసినదే కాని కార్మికులు ఏనాటినుండియో (మరమగ్గాల పరిశ్రమ దేశములో ప్రారంభమైనప్పటి నుండి) కష్టనష్టాలకు గురిఅవుతున్నారు. రాష్ట్రములో ఇంతవరకు మరమగ్గాలు లేకుండున చేనేత పారిశ్రామికులు ఎటువంటియిడుములకు గురికాక హాయిగా తమ పరిశ్రమను చేసుకుంటున్నారని ప్రభుత్వము భావించుచుండవచ్చు.

రాష్ట్రములో మరమగ్గాలు లేకున్నా పొరుగు రాష్ట్రములను డి మరమగ్గాలపై తయారు కాబడిన వస్త్రములు మన రాష్ట్రానికి కోట్ల విలువతో దిగుమతి కాకుండ విక్రయించబడుచున్నవి. చేనేత వస్త్రాల మార్కెటుకు ఈ వస్త్రాలు తిరిగి పోటీగా పనాటి నుండియో నిల్చిపోయినవి. ఈ పోటీకి తట్టుకోలేక చేనేత కార్మికులు చితికిపోయి పొట్టపొసుకోలేక పొరుగు రాష్ట్రాలకు వలసపోయినారు. కాబట్టి రాష్ట్రములో మరమగ్గాలు లేనంత మాత్రాన సంతోషించేవారెవ్వరూ లేరు. సరికదా ఈ మగ్గాలు లేవని ఎంతోమంది కార్మికులు ఎన్నియో విధాలుగా బాధపడుచున్నారు. ఆ మరమగ్గాలే ఇక్కడ ఉన్నచో అదే పని ఇక్కడ చేసేసుకుంటూ ఆనందముగ కాలము గడిపెవాండ్లము కదా అని అల్లాడుచున్నారు మరొక వంక పారిశ్రామిక వేత్తలు మరమగ్గాలు ఈ రాష్ట్రంలోనే వెలకొల్పుకొని వ్యాపారము సాగించుకునే వాండ్లము గదా అని తలపోస్తున్నారు. ఈ విధంగా కార్మికులు, పెట్టుబడిదారులు అభిప్రాయపడుచుంటే వీరో కొందరు నాయకులు మూల సిద్ధాంతములు మరుగున పెట్టి నీతి శాస్త్రములు వల్లించుచున్నారు.

ప్రభుత్వముకూడా అశోక్ మెహతా కమిటీఅభిప్రాయమునుసరించి రాష్ట్రములో మరమగ్గాల ప్రవేశముకు అనుమతించినందులకు అందరుఆనందించినారు. కాబట్టి కర్మేణా అమలుపర్చే దానికి బదులు సక్రమంగా ఒకేసారి రాష్ట్రవ్యాప్తముగ ప్రవేశపెట్టడము ప్రభుత్వానికి,పారిశ్రామికులకు క్షేమకరము. అనవసరముగా కాలయాపన చేయటము వలన ఈనాడు మిగిలియున్న మిగతా కార్మికులు కూడా ఈ రాష్ట్రము వదిలి పొరుగు రాష్ట్రములకు వెళ్ళి తలదాచుకోగలరు. అప్పుడు ప్రభుత్వము యొక్క పాలనీవల్ల పారిశ్రామికులకు కలిగే ప్రయోజనమేమియూ ఉండబోదని విజ్ఞప్తి చేయుచున్నాను.

వనమాల లక్ష్మణ్

కోరుట్ల

* * *

హయాత్‌నగర్‌లో చక్కెర కొరత

ఆర్యా,

హైదరాబాద్ నగరమునకు పదిమైళ్ళ దూరమునగల "హయాత్ నగర్" గ్రామం జనాభా దాదాపు పదివేలు. అయినప్పటికీ గ్రామస్తులకు చక్కెరలభించుటలేదు. ఈగ్రామములో కంట్రోలు దుకాణముఉన్నది. చక్కెర కోటా వచ్చినది తేనిది కూడ గ్రామ ప్రజలకు తెలియడంలేదు. ఈ గ్రామములో గోధుమలు కూడ దొరకడము లేదు

ప్లాకులో చక్కెర కిలో మూడు రూపాయలు మొదలుకొని నాల్గురూపాయలవరకు అతికష్టముమీద లభించుచున్నది.

హోటల్‌లో కూడ చక్కెర కొరత వలన హోటల్ యజమానులు"కాఫీకి నాదుతున్నట్లు తెలుస్తున్నది. అందువలన ప్రజలకు చాలాఇబ్బందిగాఉన్నది. కావున చక్కెర, గోధుమల కొరతను త

మరి మూడు సంస్థల స్థాపనకు హెచ్. ఎమ్. టి. నిర్ణయం

తవ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో పాటిల్ వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికింద్రాబాద్, ఆగస్టు 4

నాలుగవ ప్రణాళికా కాలంలో విదేశీ సహకారంతో మరి మూడు అనుబంధ కర్మాగారాలను నెలకొల్పాలని హిందుస్థాన్ మెషీన్ టూల్స్ సంస్థ సంకల్పించింది.

హెచ్.ఎమ్.టి. సంస్థ అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎమ్. పాటిల్ నేడిక్కడ సంస్థ ఐదవ కర్మాగారానికి ప్రారంభోత్సవం జరుగుతున్న సందర్భంలో పై విషయం వెల్లడించారు. భారతదేశ మెకానికల్ ఇంజినీరింగ్ ఎగుమతులు ప్రధానంగా టర్బైన్ ఉత్పత్తికి హెచ్.టి. పెర్సన్ లిమిటెడ్ అనే మరో అనుబంధ సంస్థను మిలాగోకు చెందిన పెర్సన్ అల్ ఫ్రీల్ ప్రైవేట్ కంపెనీ సహకారంతో నెలకొల్పనున్నట్లు ఒప్పందం సంతకాలు చేయడం జరిగిందని శ్రీ పాటిల్ వివరించారు.

పట్టిచెరువులో నెలకొల్పిన అల్పార్టిక్ ఫ్రాంకెన్ థాల్ కంపెనీతో భాగస్వామ్య పద్ధతిలో అన్నిరకాల ముద్రణా యంత్రాలను ఉత్పత్తి చేయడానికి అనుబంధ సంస్థనొకదానిని నెలకొల్పాలని కూడా హెచ్. ఎమ్. టి. ప్రతిపాదించినట్లు ఆయన పేర్కొన్నారు.

మన దేశంలోను, విదేశాలలోను పరిశ్రమలకు సాంకేతికంగా సహాయం చేసేందుకై ఇంజనీరింగ్ సలహా సంస్థను నెలకొల్పాలని హెచ్. ఎమ్. టి. ప్రభుత్వానికి సూచించిందని ఆయన పేర్కొన్నారు ఈ విషయంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పశ్చిమ జర్మనీ సంస్థ ఫ్రిట్జ్ వెర్నర్ సహకారం కొందరం జరుగుతుంది. హెచ్.ఎమ్.టి- ఫ్రిట్జ్ వెర్నర్ సంస్థ మధ్యదేశంలోను విదేశాలలోను కూడా పరిశ్రమలను నిర్మించి సిద్ధం చేసి నిర్వాహకులకు అప్పగించే పని నిర్వహిస్తుందని ఆయన వివరించారు.

ఇంజనీరింగ్ పరిశ్రమ రంగంలో వస్తువుల మాంద్యంవల్ల "ఏటా ఒక కొత్త ఫ్యాక్టరీ స్థాపించాలనే కార్యక్రమాన్ని హెచ్.ఎమ్.టి తాత్కాలికంగానైనా వాయిదా వేసుకోవలసివచ్చిందనీ, అయితే పరిస్థితి సహకారంతో మళ్లీ గతంగా ప్రణాళికలో కొత్తగా ఈ మూడు అనుబంధ సంస్థలను హెచ్.ఎమ్.టి. నెలకొల్పగలదనడంలో తన కెట్టి సంశయం లేదనీ ఆయన అన్నారు.

ఇంజనీరింగ్ పరిశ్రమలో ప్రస్తుతపు క్లిష్ట పరిస్థితిని ప్రస్తావిస్తూ దానిని అధిగమించడానికై హెచ్.ఎమ్.టి. పెక్కు చర్యలను ప్రారంభించిందని ఆయన అన్నారు.

గత రెండేళ్ళలో పెక్కు కొత్త రకాల యంత్రాల ఉత్పత్తిని చేపట్టామనీ, వాటిని మార్కెట్లలో ప్రవేశపెట్టడానికి సహజంగానే కొంత కాలవ్యవధి పడుతుందనీ త్వరలో వాటిని వాడకంలోకి తేవాలని పట్టుదలతో కృషిచేస్తున్నామని ఆయన అన్నారు.

హెచ్. ఎమ్. టి. ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడానికై న్యూయార్క్, ఫ్రాంక్ ఫర్ట్‌లలో ఎగుమతి వాణిజ్య కార్యాలయాల ద్వారా యత్నాలు జరుగుతున్నాయనీ, అమెరికా, బ్రిటన్ మార్కెట్లకై కొన్ని వందల యంత్రాలు ఇప్పుడు తయారీలో ఉన్నాయనీ ఆయన అన్నారు. ప్రస్తుతపు మాంద్యం ఒక విధంగా వరప్రసాదం వంటిది. ఎగుమతుల అభివృద్ధికి దోహదం చేస్తున్నది.

1964 నాటి స్థాయికన్నా 1967 ఏప్రిల్ నాటికి ఉత్పత్తి పడిపోయినదనీ ఈ దుష్పరిణామాల ప్రభావం హెచ్. ఎమ్.టి.పై స్వల్పం ఉన్నదనీ ఆయన అన్నారు. మెషీన్లకై ఆర్డర్లుకూడా ఈ సంవత్సరం మూడవ వంతుకు తగ్గినవనీ ఆయన అన్నారు.

ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనడానికై చర్యలు గైకొంటున్నట్లుగా ఉపప్రధాని, పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి ఇటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనలు హర్షదాయకమని ఆయన అన్నారు.

నేపాల్‌లోని చైనీయుల కార్యకలాపాల ఖండన

ఖాట్మండూ. ఆగస్టు 4 (యు.ఎన్.ఐ)

చైనా ప్రభుత్వ కార్యకలాపాలను పెట్కి నేపాల్ పత్రికలు నేడుతీవ్రంగా ఖండించాయి. నేపాల్ సార్వభౌమాధికారం, భద్రతలకు చైనా ముప్పుతెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నదని. దేశము (నేపాల్) లోని పంచమాంగ దళాన్ని నాశనం చేయడానికి ప్రభుత్వం వెంటనే గట్టి చర్యలు గైకొనాలని యీ పత్రికలు సంపాదకీయాలు వ్రాసాయి.

మావోభక్తులను పెంచుకోవడం కోసం నేపాల్‌లో ఒకపార్టీ ఏర్పాటుకు చైనా యత్నాలు సాగిస్తున్నదని సైమ్స్ పత్రిక విమర్శించినది.

చైనా తన వైఖరిని మార్చుకోని పక్షంలో నేపాల్ ప్రజలు ప్రతిచర్యలు గైకొనవలసి వస్తుందని నేపాల్ సైమ్స్ పత్రిక హెచ్చరించినది.

షేక్ అబ్దుల్లాను విడుదల చేయరాదని ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (పి.టి.ఐ)

దేశభద్రతను దృష్ట్యా షేక్ అబ్దుల్లాను ప్రస్తుతం విడుదలచేయడం తగదని, నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్లు హోమ్‌మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో శ్రీ నిరేన్ ఘోష్‌కు సమాధానంగా చెప్పారు.

విదేశాలనుండి బియ్యం దిగుమతికి ప్రభుత్వ యత్నాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (పి.టి.ఐ)

ప్రస్తుతపు కొరత నెదుర్కోవడానికై థాయిలాండ్ మొదలైన వివిధ దేశాల నుండి బియ్యం దిగుమతికి ప్రభుత్వం యత్నిస్తున్నది.

బియ్యం సమృద్ధిగా ఉత్పత్తిచేసే దేశాలతో ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి.

అయితే ప్రపంచం మొత్తంమీద బియ్యంకొరత ఏర్పడినందున దిగుమతులు పరిమితంగానే ఉంటాయి. బియ్యం సరఫరా విషయంలో క్లిష్ట పరిస్థితిని శ్రీ జగజీవన్‌రామ్ నిన్న కేంద్రమంత్రివర్గానికి వివరించారు.

కేరళ రాష్ట్రంలో బియ్యం సరఫరా పరిస్థితిని కేంద్ర మంత్రివర్గం చర్చించినది. శ్రీ జగజీవన్‌రామ్ విజ్ఞప్తిని పురస్కరించుకొని 5 వేల టన్నుల బియ్యం కేరళకు సంపడానికి మద్రాసు రాష్ట్రం ప్రభుత్వం అంగీకరించింది. కేంద్ర ఆహార శాఖ మంత్రి అభ్యర్థనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

బంజారాహిల్స్ ప్రాంతంలో నీటి సరఫరాకు అంతరాయం

హైదరాబాదు, ఆగస్టు 4

బంజారాహిల్స్‌లోని నీటి రిజర్వాయరును శుభ్రంచేస్తున్న కారణంగా 1967ఆగస్టు 8వ తేదీ ఉదయం 7-00 గంటలనుండి 1967 ఆగస్టు 9వ తేదీ, సా. 5-00 గంటలవరకు దిగువ తెల్పిన ప్రాంతాలలో నీటి సరఫరా జరగదు. అందువల్ల పైన తెల్పిన తేదీలలో యీ ప్రాంతాలలోని ప్రజలు నీరు నిలువచేసుకోవాలని అధికారులు సలహాఇస్తున్నారు.

1. బంజారాహిల్, 2. వెంకటరమణ కాలనీ, 3. పి.టి. కాలనీ, 4. ప్రేమనగర్. 5. చింతలబస్తి, 6. పంజాగుట్ట 7. శ్రీనగర్ కాలనీ, 8. ఎల్లారెడ్డిగూడ 9. ఇమామ్‌గూడ. 10. యూసుఫ్‌గూడ పోలీస్ లైన్, 11. జూనియర్ ఆఫీసర్లకాలనీ, 12. అమీరుపేట, 13. బాలాజీపేట 14. సంజీవరెడ్డి నగర్ కాలనీ 14. ఎర్రగడ్డయ, మెంటల్ ఆసుపత్రి, 16. ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి 17. సనత్‌నగర్, 18. అల్విన్, 19. ఆస్బెస్టాస్. 20. పారిశ్రామికవాడ. 21. బేగంపేట మంత్రుల క్వార్టర్లు, 22. సోమాజీగూడ, 23. ఎర్రమంజిల్ కాలనీ 24. చీఫ్ ఇంజనీరుకార్యాలయం.

ఆకాశవాణి

ఆదివారం 6.8.1967

హైదరాబాద్-ఎ

405.4 మీ 740 కిలోసై
89.42 మీ 3356 కిలోసై
ఉ: 6.00 నుండి 7-45 వరకు
49.02 మీ 6120 కిలోసై
ఉ: 8-00 నుండి 9-00 వరకు
42.02 మీ 7140 కిలోసై
మ: 12-00 నుండి 4-00 వరకు
62.50 మీ 4800 కిలోసై
సా: 5-30 నుండి రా: 10-40 వరకు
ఉ: 6-00 వందేమాతరం. మంగళ ధ్వని. కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 అమర వాణి (విజయవాడ నుండి రిలే) 7-45 సుగమసంగీత 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సంగీతామృతం టి. విశ్వనాథన్ పెణుపు 9-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.
మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రంగవల్లి (స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 2-15 బాలవిహారం 3-00 ఉమ్మడి కుటుంబం సంక్షిప్త శబ్ద చిత్రం 4-15 ప్రసారసమాప్తి
సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడ నుండి 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ రేడియో కార్యక్రమం) 6-25 ముఖ్య పత్రికలు. విశాలాంధ్ర 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 పాటలు గుర్తు (విజయవాడ నుండి రిలే) 7-30 సమస్యాపూరణం (విజయవాడ నుండి రిలే) 7-45 రిక్రియేషన్ లో హాస్యరసం 7-55 విశాలాంధ్ర 8-10 విశాలాంధ్ర సంగీతం 8-15 తెలుగు మాసపత్రికలు 8-20 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండి రిలే 9-25 విజయవాడనుండి 10-30 ఆంగ్లములో వార్తలు 10-05 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన జనగణమన. ప్రసార సమాప్తి

విశాఖపట్నం

222.6 మీ (980 కిలోసై)
సా: 5-30 నుండి రా: 10-40 వరకు

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసై)
మ: 2-00 చిత్రతబ్రీ నే 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగం సంగీత 2-30 బచ్చాంకేలియే 2-00 ప్రసార సమాప్తి.
8-00 సర్వం కదంబకార్యక్రమము; 8-30 శంకరరావు: సితార్ 8-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)
ఉ: 6-00 వందేమాతరం శుభోదయం. ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 బజారుధరలు 6-55 నిరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 అమర వాణి 7-45 హిందీ పాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 దోమ్మరిల్లు 9-15 ప్రసార సమాప్తి
12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.
సా: 3-00 నుండి సంక్షిప్త శబ్ద చిత్రం (హైదరాబాద్ నుండి రిలే) 4-00 ప్రసార సమాప్తి
సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడ నుండి 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వార్తాబ్రహ్మాండము 6-25 ప్రకటింపబడును 6-30 సంట సీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 పెలుగుపాట 7-30 సరస విరోధిని సమస్యా పూరణం 7-45 మన సంస్కృతి ప్రవేశపెట్టుగం 7-50 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 8-15 హిందీలో కార్యక్రమం 8-30 ప్రభుదాసభక్తి శ్రీ రామమూర్తి, నాయుడు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 నుండి రిలే 9-45 నాకం పరిజ్ఞానం 10-30 ఆంగ్లములో వార్తలు 10 వెల జనగణమన. ప్రసార సమాప్తి

కడప

[illegible]

కంట్రోలు బట్టల ధర పెంచరాదని నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు ఎన్.ఐ)

కంట్రోలు బట్టల ధరలను ఇంకా పెంచడానికి అనుమతించమని వాణిజ్య మంత్రి నేడు లోక్ సభలో చెప్పారు.

ధరలను నాలుగురకాలుగా పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ చాలా విజ్ఞాపనలు వచ్చాయని, అయితే ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ధరలు పెంచకూడదని ప్రభుత్వం నిర్ణయించిరదని ఆయన చెప్పారు.

ఈ రకాల బట్టలను ఎక్కువ ధరకు అమ్మకుండా చూడటానికి తగు చర్యలు గైకొంటున్నట్లు మంత్రి చెప్పారు.

ప్రతి ఉత్పత్తి దారులకు ఇచ్చే ప్రోత్సాహమేమిటో తెల్పాలని కోరగా ప్రతి విషయంలో ప్రభుత్వం మాతన విధానాన్ని ప్రకటించేవరకు ఓపిక పట్టాలని ఆయన సభ్యులను కోరారు.

వ్యవసాయ విశ్వ విద్యాలయం అడ్మిషన్ల పద్ధతిపై విమర్శలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఆగస్టు 4

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బి. ఎస్. సి. (అగ్రికల్చర్) కోర్సుకు అడ్మిషన్లలో కొన్ని స్థానాలను వైస్ ఛాన్సలర్ స్వయంగా భర్తీచేయడానికై ఏర్పడిన రిజర్వేషన్ పద్ధతిని, ఎం. ఎస్. సి. (అగ్రికల్చర్) కోర్సుకు అభ్యర్థులను సెలక్షన్ కమిటీ ఎంపిక చేయడాన్ని నిన్న అసెంబ్లీలో సభ్యులు నిశితంగా విమర్శించారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వి. తిమ్మారెడ్డి సమాధానమిస్తూ రిజర్వేషన్ పద్ధతిని సమర్థించారు కేవలం ప్రతిభనుబట్టి మాత్రమేకాదనీ, రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రవేశం లభింపచేయడానికి ఈ పద్ధతి అత్యావశ్యకమని చెప్పారు.

కనీసం మూడెకరాల భూస్థితి కలిగి ఉండాలన్న షరతుతోపాటు ప్రతిభను కూడా అర్హతగా పరిగణిస్తారా అని శ్రీ గౌతు లచ్చన్న ప్రశ్నించగా, దానివల్ల ప్రయోజనం ఉండదని మంత్రి అన్నారు.

అట్లయితే విశ్వవిద్యాలయం పెద్ద భూస్వాముల పిల్లలకోసం ఏర్పాటైన యూనివర్సిటీ అని ఉండాలని శ్రీ చి. నాగిరెడ్డి వ్యాఖ్యానించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం కార్యకలాపాలు గూడా ముఖ్యమైన ప్రయోజనాలకు సంబంధించినవని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుకు సెలక్షన్ పద్ధతిని మంత్రి సమర్థిస్తూ ఇతర జాతీయ సంస్థలలో కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారని చెప్పారు.

విశాఖపట్నం పాలసరఫరా కేంద్రంలోని యంత్రాలనురించి అవినీతి సంఘం, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చేసిన వ్యాఖ్యానాలు ఏమిటో తనకు తెలియదని శ్రీ వి. రామారావు. శ్రీ జంగారెడ్డి మరొకొందరుసభ్యులు ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

కాశ్మీర్‌లో పునరావాస కార్యక్రమాలపై ఫిర్యాదులు

చర్యలు చేపట్టడానికి మంత్రి నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు.ఎన్.ఐ)

భారతపాకిస్తాన్ యుద్ధ సమయంలో నిర్వాసితులకు పునరావాససహాయంపై కాశ్మీర్ ప్రజల ఫిర్యాదుల పరిశీలనకు సంఘాన్ని నియమించాలనే విజ్ఞప్తిని పునరావాసశాఖ సహాయ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నిరాకరించారు.

సహాయ కార్యక్రమాలన్నిటికీ రాష్ట్రప్రభుత్వంతో సంప్రతించిన మీదటనే తయారు చేస్తామని వాటిని రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేసినదని అందువల్ల దర్యాప్తు సంఘాన్ని నియమించడం సాధ్యం కాదని శ్రీ మిశ్రా అన్నారు.

సహాయకార్యక్రమాలపై పెట్రఫిర్యాదులు వచ్చినమాటవాస్తవమేనని శ్రీ మిశ్రా శ్రీ ఎ. ఎం. తారికీలతో అంగీకరించారు. నిర్వాసితుల పునరావాసానికి 15 కోట్ల వెచ్చించామని శ్రీ ఎ.డి. పుడికి ఆయన సమాధానం చెప్పారు.

పారిశ్రామిక వివాదం

హైదరాబాదు, ఆగస్టు 4

సమంతునగర్‌లోని హాబ్యం సిమెంట్స్, మినరల్ పరిశ్రమల యజమానులకు, పనివారలకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కారం నిమిత్తం హైదరాబాదులోని పారిశ్రామిక ప్రత్యేకశాఖ రాష్ట్ర [illegible]

లాటితిల్లా-దుమబారి గ్రామాలు గురించిపాక్ వాదం ఖండన

షిల్లాంగ్, ఆగస్టు 4 (యు.ఎన్.ఐ)

నాలుగు గ్రామాలతోకూడిన లాటితిల్లా, దుమ్మబారి ప్రాంతం నివాసులు రెవిన్యూ పోలీసు, కోర్టులు మొదలైన వ్యవహారాలలో పాకిస్తాన్ అధీనంలోలేదని అస్సామ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ వ్యాఖ్యానించారు.

లాటితిల్లా-దుమ్మబారి ప్రాంతం ఇప్పుడు పాకిస్తాన్ అధీనంలో ఉన్నది.

ఈనాలుగుగ్రామాలు ఎప్పుడూ పాకిస్తాన్‌లో భాగంగానే ఉన్నాయని పాకిస్తాన్ అసెంబ్లీలో ఇటీవల ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

లాటితిల్లా, దుమాబారి, బర్పుటీ నగర్, హర్జానాపుట్టి అనే ఈనాలుగు గ్రామాలవారు ఇంతకాలంగా కరీంగంజ్ రెవెన్యూ సబ్ డివిజన్‌లో భాగంగానే శిస్తులు చెల్లిస్తూ వచ్చారని. ఈ ప్రాంతాలవారు కొర్టువ్యవహారాలకు కూడా ఈ గ్రామాల ప్రజలకు పాకిస్తాన్ ప్రాంతంతో సంబంధాలు పెట్టుకోలేదని అస్సామ్ ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

బాలల పోటీల ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 4

జవహరు బాలభవన్ వారు నిర్వహించిన బాలల తబల, సితార్ పోటీల ఫలితాలు దిగువ విధంగా ఉన్నాయి:

తబల సోలో: కుమారి ఉదయ సుజేచార్, విచేకవర్ధనీ ఉన్నత పాఠశాల (మొదటి బహుమతి) కుమారి సంజయ సక్సేనా, లిటిల్ ఫ్లవర్ హయ్యర్ సెకండరీ పాఠశాల (రెండవ బహుమతి) కుమారి బి. రమారత్నం, సెంట్ జార్జిస్ గ్రామర్ స్కూల్ (మూడవ బహుమతి)

సితార్ సోలో: కుమారి కాకికేపాత్రి, హైదరాబాదు పబ్లిక్ స్కూల్ (మొదటి బహుమతి) కుమారి, బి విద్యారాపు రోజరీ కాన్వెంటు (రెండవ బహుమతి); కుమారి శమలేశు, బన్సీలాల్ బాలికా విద్యాలయం (మూడవ బహుమతి).

1967 ఆగస్టు 14వ తేదీన సా. 5-00 గంటలకు జవహరు బాలభవన్‌లోని గ్రంథాలయంలో బహుమతుల ప్రదానం జరుగుతుంది. ఈ సందర్భంలో మొదటి బహుమతి గ్రహీతల సంగీత ప్రదర్శన ఏర్పాటు చేయబడుతుంది.

దుక్కఇనుము చోరీ సందర్భంగా ముగ్గురి నిర్బంధం

కాకినాడ, ఆగస్టు 4 (వి. టి. ఐ)

కాకినాడలోని హిందుస్థాన్ స్టీల్ లిమిటెడ్ జపాన్‌కు ఎగుమతి చేయడానికి ఉంచిన నిల్వలలోనుండి దొంగిలించిన 11 టన్నుల దుక్కఇనమును ఆగస్టు ఒకటవ తేదీన పోలీసు పహరాలోవద్ద పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఈసందర్భంగా ముగ్గురిని అరెస్టుచేశారు. ఈ ఇనుము విలువ ఐదువేలు ఉంటుంది.

జమిస్తాన్‌పుర కాలనీ వాసుల సంఘం

హైదరాబాద్, ఆగస్టు 4

ఇటీవల జరిగిన జమిస్తాన్‌పురా కాలనీ ఇళ్ల కిరాయిదార్ల సంఘ సర్వసభ్య సమావేశానికి మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎల్లయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో సంఘానికి జరిగిన ఎన్నికలలో సంస్థ మాతర కార్యవర్గానికి ఈ దిగువవారు ఎన్నికైనారు: అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె. హెచ్. కులకర్ణి, ఎస్. ఎస్. ప్రసాద్, ఎస్. రామమూర్తి, కార్యదర్శి పైపీర్ మడ్యాన్, సహాయకార్యదర్శి పి. ఇ. నాయుడు, ఆర్గనైజర్ వెంకటరీలు శ్రీ కె. కృష్ణారావు శ్యామసుందరావు. కోశాధికారి శ్రీ బి. కె. పాండురంగం కార్యనిర్వాహకవర్గసభ్యులు: శ్రీయుతులు దావూద్, ఉస్మాన్. పి. సుందరరాజ్, నాథ్. ఇన్చార్జి యం. నారాయణ, జి. యం ఖాన్, జాలరాజ్, పి. తిల్లయ్య రాజారామ్. దుర్గయ్య. ఎస్. ఆర్. రాజేశ్వరరావు, కె. పి. నాయుడు

కిరాయి కొనుగోలు పద్ధతిపై ఇళ్ళను కాలనీ వాసులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం ఒక తీర్మానం చేసింది. ఈ సందర్భంలో రాష్ట్రమునిసిపల్ వ్యవహారాలు, హౌసింగ్ శాఖల మంత్రి శ్రీ ఎస్. దేవరాజ అర్స్ రాయబార వర్గాన్ని పంపడానికి సమావేశ సభ్యులు నిశ్చయించారు.

కొత్త టైరా టివియస్ రిట్రేడా?

ఏమో స్వంతదారుకే తెలియాలి

మీవంటి విచక్షణగల కారు యజమాన్లు టైర్లను రిట్రెడ్ చెయించుకొని వాటివల్ల పూర్తి ప్రయోజనం పొందగోరుతారు. అయితే, రిట్రెడ్ అని స్పష్టంగా కనిపించే టైర్లు వాడటం మీకు ఇష్టముండదు. టివియస్ టైర్లు కొత్తవి లాగే కనిపిస్తయి; అవి రిట్రెడ్‌లని మీకు మాత్రమే తెలుసు.

టివియస్ ఇండియాలో రిట్రెడ్ చేసే సంస్థల్లోకల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)

ఫ్యాక్టరీలు: బెంగళూరు - కోయంబత్తూరు - మద్రాసు - పుదుక్కోటై - సికింద్రాబాదు - తిరునల్వేలి.

జారక, పట్టుదొరికే హీలు, సోలుతో వానలో నిర్భయంగా నడవండి

వానలో మీ పాదాలు జారకుండా, అరుగుపడేలా, నేడే ఓ జత బాటా వాటర్‌ప్రూఫ్ జోళ్ళు కొనుక్కోండి. ప్రత్యేకమైన పెద్దున్నందున హీలు. సోలు జారదు. తడిచోట్లకూడా జారకుండా పట్టుదొరికి నడవగలరు.

పి తగరక, పెచ్చగావుండి. సాగే దృఢమైన యీ జోళ్ల పై భాగం నూటికి నూరుపాళ్లు వాటర్‌ప్రూఫ్. త్వరగా ఆరిగి, చిరిగే చోట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, మాలు జారీ లైనింగుతో తేపు, తడిచేరి చల్లగా వుండకుండా తయారు చేయబడ్డాయి.

కంటికింపైన రంగుల్లో మంచి స్టైల్సులో వున్న యీ జోళ్లు మీ ప్రియమైన బాటా షాపులో వున్నాయి. దయచేసి ఓ జత తొడుక్కుని చూడండి. మంచి పని చేసారని అనందిస్తారు.



Bata

వాటర్ ప్రూఫ్ జోళ్ళు

...ణ మధ్యరైల్వే టెండర్ నోటీస్

...మతి పొందిన తేదీనుండి ఆరు నెలలు జాల్నా రైల్వేస్టేషన్‌లో ఫ్రీజల్ స్టాండ్ నడుపుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ పత్రాలు దిగువ తెల్పినవారి కార్యాలయంలో పని రోజుల్లో రు. 5/- చెల్లించి పొందవచ్చును. టెండర్లు రిజిస్టర్ పోస్టు, తిరుగు రసీదుద్వారా పంపవచ్చును, లేదా దిగువ తెల్పిన వారి కార్యాలయంలో వుంచిన పెట్టెలో వేయవచ్చును. టెండర్లు దిగువ తెల్పిన వారికి అడ్రసుచేస్తూ కవరుపైన "జాల్నా స్టేషన్‌లో ఫ్రీజల్ స్టాండుకు టెండర్లు" అని వ్రాసి 25-8-67 మధ్యాహ్నం 13-30 గంటలకు కార్యాలయానికి అందజేయాలి. టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 14-30 లకు తెరువబడును.

ఇతర వివరాలకు దిగువ తెల్పినవారిని సంప్రదించండి:

డివిజనల్ సూపరింటెండెంట్
(కమర్షియల్)

సికింద్రాబాదు.

సిటీ ఇంజనీర్ కార్యాలయం
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
(ఇంజనీరింగ్ విభాగం)
తేది, 1-8-67

ప్రకటన

విషయం: ...రాకు టెండర్లు

గడువు పొడిగింపుగురించి-

హైదరాబాద్‌లో సర్కిల్ ఆఫీసు భవన నిర్మాణానికి 120-టన్నుల స్టీల్ సరఫరాకుగోరబడిన టెండర్లు. టెండర్ నోటీసు తేది 27-7-67 సవరించి టెండర్లు స్వీకరించే ఆఖరు తేదీని 11-8-67 కు విస్తరించబడింది.

(సం) సిటీ ఇంజనీర్
ఎమ్. సి. హెచ్.

నోటీసు

ఈ దిగువ సుదర్శనించిన పేర్లతో కంపెనీల పర్యాటుచేయడానికి రైజిస్ట్రు ముంజూరుచేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 1956 కంపెనీల చట్టము 26 సెక్షన్ క్రింద దిగువ సుదర్శనించిన వర్గాలు దరఖాస్తులు చేసినవని ఇందు మూలమున తెలియచేయడమైనది.

(1) రంగయ్య ఖాదీ అండ్ విలేజ ఇండస్ట్రీ అసోసియేషన్ అనంతపురము (పోస్టు) - అనంతపురము తాలూకా, మరియు జిల్లా.

(2) బుర్రకొండ రంగస్వామి ఖాదీ అండ్ విలేజ ఇండస్ట్రీ అసోసియేషన్ నియ్యపుమిల్లు వీధి సంతమార్కెటువీధి అనంతపురము (పోస్టు) అనంతపురము తాలూకా మరియు జిల్లా.

(3) శ్రీ రామచంద్రనగర్ ఖాదీ అండ్ విలేజ ఇండస్ట్రీ సంఘము, అనంతపురము (పోస్టు) అనంతపురము తాలూకా అనంతపురము జిల్లా.

(4) కపిల మహర్షి ఖాదీ అండ్ విలేజ ఇండస్ట్రీ అసోసియేషన్ అనంతపురము (పోస్టు) అనంతపురము తాలూకా అనంతపురము జిల్లా.

(5) కృపాసాగర్ ఖాదీ అండ్ విలేజ ఇండస్ట్రీ అసోసియేషన్ పాపంపేట (విలేజ) అనంతపురము (పోస్టు) అనంతపురము తాలూకా అనంతపురము జిల్లా.

(6) కృపాసాగర్ ఖాదీ అండ్ విలేజ ఇండస్ట్రీ అసోసియేషన్ పాపంపేట (విలేజ) అనంతపురము (పోస్టు) అనంతపురము తాలూకా అనంతపురము జిల్లా.

పైన పేర్కొన్న కంపెనీల పేర్లకు చివర లిమిటెడ్ అనుగరము గాని లేక ప్రైవేటు లిమిటెడ్ అనునదము గాని చేర్చుకుండా రిజిస్టరు చేయడమైనది.

(1) పైన ఉపన్యాసించిన కంపెనీల ప్రధానలక్ష్యములు ఆర్థికముగా పటిష్టమైన సమాజాన్ని ఏర్పాటుచేయడానికి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశముతో ఈ ప్రాంతములలో ఖాదీ గ్రామపరిశ్రమల ప్రచారము పై ప్రత్యేక శ్రద్ధతో సర్వోదయసిద్ధాంతములను ప్రచారం చేయుట.

(2) ఎ. పైన ఉపన్యాసించిన మా చిరునామాలో ప్రతిపాదితమైన కంపెనీ మెమొరాండం మరియు ఆర్టికిల్స్‌లో చూడవచ్చును.

బి. [illegible] ప్రధానాలు చేయడమువల్ల అభ్యంతరములగల, ఏ కంపెనీ రిజిస్ట్రేషన్, సంస్థ లేక వ్యక్తి అట్టి అభ్యంతరాన్ని ఈ నోటీసు ప్రచురించబడిన 30 రోజులలోగా ప్రభుత్వానికి ఒక లేఖద్వారా దిగువ చిరునామాను తెలియచేయాలి. "ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సెక్రెటరీ పరిశ్రమలశాఖ ఆంధ్రప్రదేశ్ హైద్రాబాద్ లేక, ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగుకంపెనీల రిజిస్ట్రారు" గారికి గాని జాబుద్వారా తెలియపరచవలెనని కోరుచున్నాము.

ప్రమోటర్ల పేర్లు

1. వి. రంగయ్య
2. కె. వి. రంగయ్య
3. టి. సి. ఆంజనేయులు
4. ఎ. కొండప్ప
5. డా. వి. వీరన్న
6. యం. కె. రాయుడు



ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ శుక్రవారంనాడు హైదరాబాద్ హెచ్. ఎమ్. టి. కర్మాగారం వద్ద ఫ్యాక్టరీ మోడల్‌ను పరిశీలించిన దృశ్యం. హెచ్. ఎమ్ టి చైర్మన్ శ్రీ పాటిల్ ప్రధానికి మోడల్‌ను వివరించారు.

వియత్నామ్‌యుద్ధం కారణంగా అమెరికా బడ్జెట్‌లో తరుగు

ఆదాయం పన్నుపై పదిశాతం సర్చార్జికి జాన్సన్ ప్రతిపాదన

వాషింగ్టన్, ఆగస్టు 4 (రాయిటర్) వియత్నామ్ యుద్ధంవల్ల అమెరికా బడ్జెట్‌లో ఏర్పడిన భారీ తరుగును పూడ్చడంకొరకు వ్యక్తిగత ఆదాయాలపై ఆదాయపు పన్నుపై పదిశాతం సర్చార్జి విధించవలసిందిగా ప్రెసిడెంట్ జాన్సన్ నేడు అమెరికా కాంగ్రెస్ (పార్లమెంట్)ను అనుమతి కోరారు.

అదేసమయంలో ఆయన వియత్నామ్‌లోని అమెరికన్ సైనికబలగాన్నిమరో 45 వేల నుండి 50 వేలమేరకు పెంచుతున్నట్టుకూడా ప్రకటించారు. దీనితో వియత్నామ్‌లో వున్న అమెరికా సైనికుల మొత్తం సంఖ్య 5 25,000 అవుతుంది

గత జనవరిలోనే జాన్సన్ ఆదాయం పన్నుపై ఆరుశాతం సర్చార్జివిధించాలని ప్రతిపాదించారు. ఇప్పుడు దాన్నిమరో నాలుగు శాతం పెంచి పదిశాతంచేశారు.

ఈ పన్ను భారం ఎంతపడుతుందోవచ్చే కొన్నివారాలలో లేక కొన్ని నెలలలో కాంగ్రెస్ ఈ ప్రతిపాదనపై ఏమి నిర్ణయం తీసుకుంటుందో దాని మీద ఆధారపడి ఉంటుంది.

నాగార్జున సాగర్‌పై మహారాష్ట్ర వైఖరి దేశ శ్రేయస్సుకు విరుద్ధం

కమ్యూనిస్టు నాయకుడు సి. హెచ్. రాజేశ్వరరావు ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 4 (యు ఎస్. ఐ. పిటిఐ)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికిమహారాష్ట్ర, మైసూర్ ప్రభుత్వాలు అభ్యంతరాలు తెల్పిలడ్డంకులుకల్పించడం జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమని రాష్ట్ర శాసనసభలో మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు నేడిక్కడ అన్నారు.

ఈతటి ముఖ్యమైన సమస్యపై కేంద్రప్రభుత్వం దృఢంగా వైఖరిని విడనాడాలని. జాతీయ ప్రయోజనాలదృష్ట్యా అధికారాపోరోపేక్షతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు సత్వరనిర్మాణం ఎంతో అవసరమని మహారాష్ట్ర ప్రభుత్వానికి ఖండితంగా చెప్పాలని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

ఈ సమస్యపై కమ్యూనిస్టుపార్టి కేంద్రకార్యవర్గం, మహారాష్ట్ర, మైసూరు శాఖలుమరూ ఆంధ్ర (ఆంధ్రప్రదేశ్ శాఖ) వైఖరినే జలవనరుల వని, వాస్తవమైన వైఖరిగ అవలంబించగలవని ఆయన ఆశాభావం ప్రకటించారు.

కమ్యూనిస్టుపార్టి కేంద్రకార్యదర్శి వర్గంలో సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావుకూడా పత్రికాగోష్ఠిలోపాల్గొనారు ఇట్టి క్లిష్ట సమస్యపై నిర్ణయాలు గైకొనేటప్పుడు ప్రభుత్వాలు సాంకేతిక నిపుణుల అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలనిజాతీయప్రయోజనాలకు ప్రాంతీయతలు అడ్డుకారాదని పాత ఒప్పందాలన్నిటిని గౌరవించాలనే పార్టీతీర్మానాన్ని అనుసరించి మైసూరు మహారాష్ట్ర శాఖలకుకూడాఆంధ్రప్రదేశ్ వైఖరినే జలవనరులశాఖ శ్రీ కృష్ణారావు అన్నారు.

నోటీసు

ఈ దిగువ తెల్పిన వ్యక్తి చీఫ్ ప్రమోటర్ మరియు అధ్యక్షుడుగా వారుకు చివర "లిమిటెడ్" లేక "ప్రయివేట్ లిమిటెడ్" అనే పదాలు చేర్చక పరిమితమైన సభ్యులతో అసోసియేషన్ రిజిస్టర్ చేయుటకు దరఖాస్తు పంపించబడుచున్నదని ఆంధ్రప్రదేశ్ కాన్-ట్రోలింగ్ కంపెనీల 1962 చట్టంలో చదివే, ఇండియన్ కంపెనీల 1956 చట్టం 25 సెక్షన్ ప్రకారం నోటీసు ఇవ్వవైనది. కంపెనీ లక్ష్యములు: గాంధీ సిద్ధాంతాలపై సర్వోదయ సమాజస్థాపనకుసరించి పీడిత ప్రజలకు ఉపాధి కల్పించే వుద్దేశ్యంతో ఖాదీ అండ్ విలేజ ఇండస్ట్రీస్‌ను అభివృద్ధి చేయుట. అసోసియేషన్ నియమనిబంధనావళి దిగువ తెల్పిన చిరునామాలో చూడవచ్చును. ఏ వ్యక్తికి గాని, సంఘం, కార్పొరేషన్ లేక కంపెనీకి ఏవిధమైన అభ్యంతరం వుండేయెడల అట్టి వాటిని, "అడిషనల్ సెక్రటరీ, ఇండస్ట్రీస్ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైద్రాబాద్"కు సరియు "కాన్-ట్రోలింగ్ కంపెనీల రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాద్-4" చిరునామాలకు ప్రత్యేక ఉత్తరం ద్వారా యీ ప్రకటన తేదీనుండి 30 రోజుల లోపు పంపవలెను.

గైక్‌వాడి లేకోబీరావు,
రాయలసీమ గ్రామ
పరిశ్రమ అసోసియేషన్,
పి.ఒ, ధర్మవరం,
అనంతపూర్ జిల్లా.

(ఆర్ - 4288)

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, ఆగస్టు 4

పంచాయతీరాజ్, మత్స్యశాఖల మంత్రి శ్రీ తోట రామస్వామి ఆగస్టు 6వ తేదీన హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తారు. తరువాత గుంటూరు, కిర్లంపూడిలను సందర్శిస్తారు. ఆగస్టు 8, 9 తేదీలలో ముఖ్యమంత్రితో కలిసి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తారు. ఆగస్టు 12వ తేదీన హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సంఘం జిల్లా శాఖా సమావేశంలో ప్రసంగిస్తారు. ఏలేరు పంచాయతీ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. మర్నాడు హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ జిల్లా, డివిజనల్ పంచాయతీ అధికారుల మహాసభను ప్రారంభిస్తారు. ఆగస్టు 14వ తేదీన విజయవాడ మీదుగా రాజధానికి చేరుకుంటారు.

* * *

ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ శేలం సిద్దారెడ్డి ఆగస్టు 6వ తేదీన హైద్రాబాద్ నుంచి విజయవాడ వెళ్తారు. మర్నాడు పులిగడ్డ అక్విడక్ట్‌ను సందర్శిస్తారు. ఎదురు మొండి పంపింగ్ పథకం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. దివిసీమ రైతు మహాసభకు హాజరవుతారు. తరువాత ఏలూరు వెళ్తారు. ఆగస్టు 8 వ తేదీన పుష్కరం సంఘం సమావేశానికి హాజరవుతారు. పిమ్మట పట్టాభిరామయ్యర్ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. మర్నాడు ఏలేరు ప్రాజెక్టు ప్రాంతాన్ని తనిఖీచేస్తారు. ఏలేశ్వరంలో రైతు మహాసభకు అధ్యక్షత వహిస్తారు. ధవళేశ్వరం ఆనకట్టను, కాలువలను తనిఖీ చేస్తారు. ఆగస్టు 10వ తేదీన లింగవరం సమీపంలో చెరువును ప్రారంభిస్తారు. గెడ్డలోపల నిర్మించిన ఆనకట్ట కాలువకు ప్రారంభోత్సవం చేస్తారు. తట్టివాడ కాల్వను ప్రారంభిస్తారు. 11వ తేదీన రాజధానికి చేరుకుంటారు.

* * *

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ అరిగె రామస్వామి ఆగస్టు 6వ తేదీన హైద్రాబాద్ నుంచి సూర్యాపేట వెళ్తారు. తరువాత గుంటూరు వెళ్తారు. మర్నాడు గుంటూరులోని బాలల గృహాన్ని, బాలవిహార్‌ను, ఒంగోలులోని క్రీచేస్‌ను సందర్శిస్తారు. పిమ్మట నెల్లూరు వెళ్తారు. తరువాత అచ్చటి బాలల గృహాన్ని, తిక్కవరపు పునమ్మ హరిజన బాలికల హాస్టలునూ సందర్శిస్తారు. తరువాత గూడూరు వెళ్తారు.

ఆగస్టు 9వ తేదీన సుంకి అరుపాలెంలోని పాలూరు ప్రభుత్వ హాస్టల్‌ను సందర్శిస్తారు. ఎలిమెంటరీ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. తిక్కవరపు పూడిలోని పాలూరు ప్రభుత్వ హైస్కూల్‌నూ, విద్యానగర్‌లోని శ్రీ ఎస్. వి. కె. ఆర్. పి. ఎస్. అప్పర్ ప్రైమరీ పాఠశాలనూ, హాకాదులోని విద్యార్థులనూ సందర్శిస్తారు. మర్నాడు తిరుగలి పట్టణంలో హరిజన బాలురహాస్టల్ భవనం నిర్మాణ స్థలాలను తనిఖీచేస్తారు. 11వ తేదీన పేర్నాడు చేరుకుంటారు. మర్నాడు నూజివీడులోని హాస్టల్‌ను సందర్శిస్తారు. ఒంగోలు, విజయవాడలను సందర్శిస్తారు. 13వ తేదీన సంగారెడ్డి వెళ్ళి అదేరోజు రాత్రి హైద్రాబాదు చేరుకుంటారు.

బెంగాల్, కేరళ ప్రభుత్వాలను కూలద్రోయాలని కుట్ర

కేంద్రంపై సుందరయ్య ఆరోపణ

కాలికట్, ఆగస్టు 4 (పి.టి ఐ)

పశ్చిమబెంగాల్ కేరళ రాష్ట్రాలలోని మిశ్రమ మంత్రివర్గాలను కూలద్రోయాలని కేంద్రంలో పెద్దఎత్తున కుట్ర జరుగుతున్నట్టు అతివాద కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ పి. సుందరయ్య ఆరోపించారు. ఈ రెండు మంత్రివర్గాలు అతివాదకమ్యూనిస్టుల ప్రాబల్యంక్రింద వున్నాయి.

పశ్చిమబెంగాల్‌లో "శాంతి భద్రతల రక్షణపేరిట జోక్యం కల్పించుకోవాలని కేంద్రం యత్నిస్తున్నదని ఆయన అన్నారు. దియ్యం సరఫరాలు నిరాకరించడంద్వారా కేరళ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడేలాచేసి ఆ ప్రభుత్వం పరిపాలించడం అసాధ్యమయేలా చేయాలని కేంద్రం యత్నిస్తున్నదని ఆయన అన్నారు.

ఈ రెండు మంత్రివర్గాలు కూలిపోయినప్పుడు వెంటనే పరిస్థితులపై జాగ్రత్త నిర్వహించడానికి ఉపరాష్ట్రపాలనే ఉద్దేశంతోనే అనుభవజ్ఞులను ఇద్దరు ప్రభుత్వాధికారులను (శ్రీ ధర్మవీర, శ్రీ విశ్వనాథన్) ఆ రాష్ట్రాలకు గవర్నర్లుగా కేంద్రం నియమించిందని శ్రీ సుందరయ్య ఆరోపించారు.

ఈ లోపాలను కప్పిపుచ్చడానికి మరికొన్ని బూరపాట్లు చేస్తున్నదనీ, ఈవిధంగా ఎప్పటికప్పుడు సమస్యలను దాటవేసి ముందుకు పోతున్నది. కాబట్టి ఒకనాటికి ఈ సమస్యలన్నీ విశ్వరూపం దాల్చి తిప్పికొట్టగలవని శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు అన్నారు.

పాలకవర్గం తమ్మ వాగ్దానాల నిజస్వరూపాన్ని పారిశ్రామిక రంగం బట్టబయలు చేసినదని ఆయన అన్నారు.

పే కమిషన్ సిఫార్సులు, కొండను త్రవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉన్నవని ఆయన అన్నారు.

కమిషన్ సిఫార్సు చేసిన స్కేళ్ళలో సగం స్కేలు కంటె గరిష్ఠ స్కేలు 86 రెట్లు హెచ్చునీ, అధికార పార్టీ చెబుతున్న సోషలిజమంటా బట్టబయలాయేనని ఈయేడా కుబుసం చేస్తున్నదని శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టునిర్మాణం పూర్తయ్యేవరకు నిర్మాణం దని కొనసాగించాలన్న రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని తమ పార్టీ సమర్థిస్తున్నదనీ, అయితే ఈ ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని తాము కోరుతున్నామనీ. ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయంలో పొదుపునకు అవకాశం కలదని తాము భావిస్తున్నామనీ శ్రీ రాజేశ్వరరావు వివరించారు.

కొత్తభూమి శిస్తువిధానంలోని అసమానతలు, ఈ బిల్లులోని అసమానతలను తమపార్టీ ఎత్తిచూపినదనీ, తరీ, ఖుష్కి అనేభేదంలేకుండా మొత్తంమీద శిస్తులను పెంచడంవల్ల రైతులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని తమపార్టీ స్పష్టం చేసినదని శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు చెప్పారు.

భూమిపై ఎకరానికి వగటున వచ్చే ఆదాయంలో తెలంగాణా 8శాతం చెల్లిస్తున్నదనీ, ఆంధ్రాప్రాంతంలో చెల్లిస్తున్నది 4శాతం మాత్రమేననీ, అసలే వెనకబడిఉన్న తెలంగాణా ప్రజలపై ఇది గోరుచుట్టుపై రోకలిపోటువంటిదని, ఈచట్టాన్ని తమపార్టీ గట్టిగా ప్రతిఘటిస్తుందని శాసనసభలో మితవాద కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు చెప్పారు.

పే కమిషన్ నివేదికపై కాలేజీలు హైస్కూళ్ళ సిబ్బంది తీర్మానం

హైదరాబాద్, ఆగస్టు 4 (ఎ.ఎస్.ఎస్)

రాష్ట్ర ప్రభుత్వ అధీన కళాశాలలు హైస్కూళ్లు ఎయిడెడ్ స్కూళ్లు కాలేజీల ఉద్యోగుల సంఘ కార్యవర్గ సభ్యులు నిన్న సమావేశమై పే కమిషన్ నివేదికపై ఒక తీర్మానం చేశారు. కాలేజీలు స్కూళ్ళ ఉద్యోగులు పేకమీషన్‌ను కలుసుకొని తమ విషయాన్ని కూడ నివేదికలో చేర్చమని కోరినప్పటికి తమ కోర్కెను మన్నించలేదనీ కోర్కెమేరకు నివేదికను సవరించవలసిందని ప్రభుత్వాన్ని వారు తీర్మానంలో కోరారు.

ఈనెల 18న మహాసభ జరపడానికి కార్యవర్గ సమావేశం నిశ్చయించింది. సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ప్రసాద్ తివారి ప్రభృతులు ప్రసంగించారు. యూనియన్ సభ్యసభ్య సమావేశం ఈనెల 15వ తేదీన న్యూసైన్సు కాలేజీ ఆవరణలో జరపడానికి సమావేశ సభ్యులు నిర్ణయం గైకొన్నారు.

హైదరాబాదు రైల్వే స్టేషన్‌లో కొత్త టెలిఫోన్

హైదరాబాద్ ఆగస్టు 4

హైదరాబాద్ రైల్వే స్టేషనులోని ఎంక్వైరీ రిజర్వేషన్ ఆఫీసులో ప్రయాణికంగా రిజర్వేషన్ ఎంక్వైరీలకు జవాబు లిచ్చేటందుకు గాను ఒక టెలిఫోను అదనంగా ఆగస్టు 1వ తేదీన స్థాపించబడింది.

ఈ కొత్త టెలిఫోను నెం. 23026 ఒక్క రిజర్వేషన్లకు చెందిన సమాచారాన్ని అందించేది కాబట్టి యితర సమాచారాలకొరకుటెలిఫోను నె. 34808ను ఉపయోగించ వలసిందని కాతాదార్లకు దక్షిణ మధ్య రైల్వే ఒక పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసినది.

దోమకొండ బ్లాక్‌లోని మొక్కజొన్న పొలాలలో మందుల ప్రయోగం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఆగస్టు 4

దోమకొండ బ్లాక్‌లోగోంగళిపురుగు పట్టిన మొక్కజొన్న పైరును మెరుగు పరచటానికి వ్యవసాయాధికారులు బ్లాక్ సిబ్బంది కృషిచేస్తున్నారు. 510 యకరాల మొక్కజొన్న పొలాలలో మందుచల్లారు.

సహకారఉద్యమ ప్రచారం

ఇటీవల స్థానిక స్త్రీల క్లబ్‌లో జరిగిన మహిళల సమావేశంలో శ్రీమతి ఎ కమాంబ "స్త్రీలు"సహకారోద్యమం అన్న అంశంపై ప్రసంగించారు.

ధరల పెరుగుదలపై రాష్ట్రవ్యాప్త ఆందోళన

ఇతర పార్టీలతో కలిసి ప్రారంభించనున్నట్టు కమ్యూనిస్ట్ నాయకుడు రాజేశ్వరరావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

ఇతర ప్రతిపక్ష పార్టీలను కూడగట్టుకొని శాసన సభలో ప్రతిపక్ష పార్టీ సంఘటనను వెంకోల్పడానికి కమ్యూనిస్ట్‌పార్టీ తన కృషిని కొనసాగిస్తుందని శాసనసభలో మితవాద కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ప్రకటించారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు నేడు ఇక్కడ పత్రికావిలేకరులగోష్ఠిలో ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

ఇక శాసన సభ సమావేశాలు ముగిసినవి కాబట్టి ఇప్పుడు ఈ విరామంలో ఇతరపార్టీలతోకలిసి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, ఆహారధాన్యాల పంపిణీలో అవకతవకలు, నిరుద్యోగిత పెరుగుదలవల్ల నిరసనగా రాష్ట్ర వ్యాప్తిత ఉద్యమం పాల్గొనడానికి కృషి చేస్తామని ఆయన చెప్పారు.

శాసన సభ బడ్జెట్ సమావేశంలో తమ పార్టీ కృషిని సమీక్షిస్తూ, పార్టీ సంఖ్యా బలంతక్కువైనా, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలన్నిటిని సభాపరిధిపై చక్కగా, సమర్థవంతంగా వ్యక్తీకరించగలిగామని ఆయన అన్నారు.

హానికరమైనఆర్థిక ద్రవ్యవిధానాలను అవలంబించడంద్వారా కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి క్లిష్టపరిస్థితి తెచ్చిపెట్టినదని ఆయన విమర్శించారు. పన్నులు చెల్లించే స్తోమతగల వర్గాలపై ఇతోధికంగా పన్నులు విధించి రాబడి పెంచుకోనడానికి, వ్యయకర్తనంద్వారా పొదుపునకు కొత్త బడ్జెట్ ద్వారా లభించిన అవకాశాన్ని ప్రభుత్వం చేజేతులా వదులుకున్నదనిఆయన అన్నారు.

ఆర్థిక సుస్థితిని తొలగించడానికి తమ పార్టీ చేసిన పెక్కు సూచనలను ప్రభుత్వం తోసిపుచ్చినదనీ మద్య నిషేధం రద్దుచేయడంద్వారా ఆదాయం పెంచుకోవచ్చని కూడా తాము సూచించామని. అన్నారు.

ఆహారధాన్యాల వాణిజ్యాన్ని ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ చేపట్టడంద్వారా మాత్రమే ఆహార సమస్యా పరిష్కారానికి తోడ్పడగలమని తాము సూచించామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే లక్షయాభై వేల మంది నిరుద్యోగులుగాఉన్నారనీ,వ్యయకర్తనంపేరిట ప్రభుత్వం ఇప్పుడుచేస్తున్న రిట్రెంచ్‌మెంట్ పుణ్యమా అంటూ మరో 59 వేల మంది ఈ నిరుద్యోగుల శ్రేణిలో చేరుతారనీ విధానంలోనూ, కార్యక్రమాలలోనూ లోపం ఎక్కడ ఉన్నదో కనుగొని తొలగించడానికిబదులు ప్రభుత్వం ఒకటనీ "దానినిపరిరక్షించి పెంపొందించటం రాజ్యాంగంతీర్మాన మనబాధ్యత" అనీ ఆయన అన్నారు.

అయితే దానికి ద్వితీయ అధికార భాషాప్రతిపత్తి కల్పించడమనేది చేసే సమస్యఅని ఆయన అన్నారు. దానికి ప్రతిపత్తి కావాలనేవాదన రాజకీయ లబ్ధాలపల్ల ప్రేరితమనీ, దీర్ఘకాలిక మైన ఉద్దేశాలతోకూడినదనీ, అవిషయం విస్మరించరాదని శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

ఉర్దూకు ద్వితీయాధికారభాష ప్రతిపత్తికల్పిస్తేయు.పి., బీహార్ మంత్రివర్గాలనుండి నిష్క్రమణ

జనసంఘ ప్రధానకార్యదర్శి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (పి.టి.ఐ)

వ్యతిరేకతను పాటించకుండా ఉర్దూను రెండవ అధికారభాషగా చేసే పక్షంలో యు. పి., బీహార్ మిశ్రమ మంత్రివర్గాలనుండి వైదొలగగలమని భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ హెచ్చరిక చేశారు.

యు.పి.,బీహార్ లలోఉర్దూభాషప్రత్యేక ప్రతిపత్తి సమస్యపై జనసంఘం పార్లమెంటరీబోర్డు నిర్ణయంగురించి ప్రశ్నించగా, ఉర్దూభాషపట్ల తమకు వ్యతిరేకత లేదని ఆయన అన్నారు. రాజ్యాంగం 8వ అనుబంధంలోని భాషలలో ఉర్దూ

ఉప్పుల విద్యార్థి సంఘం

ఉప్పుల ఆగస్టు 4

హనుమకొండ తాలూకాలోని ఉప్పుల పల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. వి. హనుమా రెడ్డి అధ్యక్షతలో నిర్వహింపబడి ఈ దిగువ పేర్కొన్న కార్యవర్గం ఎన్నుకొనబడినది:

అధ్యక్షుడు: బి. రంగయ్య ఉపాధ్యక్షుడు: ఎ. రాజుస్వామి, కార్యదర్శి: మహమ్మద్ మస్తాన్, సహాయ కార్యదర్శి: కె. పట్టిమల్లు, క్రీడా కార్యదర్శి: కె. వెంకటేశ్వరరావు, గ్రంథాలయ కార్యదర్శి: వి. సురేష్‌బాబు, సాంస్కృతిక కార్యదర్శి: మహమ్మద్ ముంతాజ్ గార్డెనింగ్ కార్యదర్శి: మహమ్మద్ నియామతుల్లా.

ప్రాంతీయ సంఘం అధ్యక్షుని బస

హైదరాబాద్, ఆగస్టు 4

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం అధ్యక్షులు, శ్రీ కె. చొళ్ళారావు, హైదరాబాదు, ఏ. సి. గార్డ్స్‌లోని 10-1-12 నెం. గృహానికి తమ బస మార్చుకున్నారు.

హెచ్చరిక

దిగువ తెల్పిన వారిని ఉద్యోగాలనుండి తీసివేసినాము కనుక వారికి ఏ విధమైన చందాల డబ్బు లేక ప్రీమియములు చెల్లించకూడదు. వారికి యివ్వబడ్డ గుర్తింపుకార్డులు వాపసు యివ్వలేదు. కావున సదరుకార్డులు రద్దుచేసినట్లుగా ఇందుమూలముగ తెల్పుచున్నాము:

ఎమ్. నాగభూషణం తండ్రి ఎమ్. కాలరాజ్, పి. శివరాజ్ తండ్రి పి. కాలయ్య.

యూనివర్సల్ చిట్ ఫండ్స్
4-1-586, బ్రూస్‌పేజార్,
హైద్రాబాద్
(B.A.P.)

ఆభరణాల వేలం

రేపు, ఆదివారం 6-8-67 ఉదయం 10-00 గంటలకు

చంపక్‌లాల్ అండ్ కంపెనీ

క్లయింట్లు, ఇతరులబాధ్యతలపైన వారి సూచనల ప్రకారం

సికింద్రాబాద్ ప్లాజానిసినిమా సమీపమున

"పెర్సిస్ హోటల్"

(డ్యాన్సింగ్‌హాల్)లో వేలం వేస్తారు.

స్వచ్ఛమైనవజ్రాలు, ముత్యాలు, రెంపులు, పచ్చలు, పుల్ సెట్స్, నెక్లెసులు, చెవికమ్మలు, ఉంగరాలు, గాజులు మొదలగునవి.

రేపు 6-8-1967 ఉదయం 9-00 గంటలకు

దర్శించండి:

సగదు చెల్లింపు
లేదా
25శాతం నగదు డిపాజిట్

మోహిత్ బ్రదర్స్
రిజిస్టర్డ్ ఆక్షనీర్స్

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

డ్రైనేజ్ డివిజన్

టెండర్ నోటీస్

1. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ పేర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, పత్తర్‌ఘట్టి బ్రాంచిలో ధరావతు చెల్లించి, పదరు చలాన్‌ను జతపరచి నిర్ణీత ఫారంలో సీల్డు టెండర్లు 11-8-67 సాయంత్రం 4-00 గంటల వరకు అందజేయవలెను. సదరు టెండర్లు పిలుపులబట్టి అదే రోజు సాయంత్రం 4-30కు తెరుస్తారు.

2. టెండర్ షెడ్యూల్‌కు దరఖాస్తు 9-8-67 వరకు తీసుకోబడును. టెండర్ షెడ్యూల్ పైకం చెల్లించినట్టి చలాన్ చూపించి 9-8-67 నుండి 10-8-67 వరకు దిగువ తెల్పినవారి కార్యాలయం నుండి టెండర్ షెడ్యూల్ పొందవచ్చును.

3. ఏవిధమైన కారణం చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు అంగీకరించుట లేదా నిరాకరించుటకు స్థాయీ సంఘం హక్కులను పొందియున్నది.

వ.సం.	వివరములు	అంచనా మొత్తం	ధరావతు	ఖరీదు	గడువు
1.	2.	3.	4.	5.	6.
1.	మంగల్‌హాట్‌లో 4 సీట్ల మరుగు దొడ్డి నిర్మించుట.	5,000/-	125/-	3/-	2నెలలు
2.	మంగల్‌హాట్ హరిజన వాడలో 4 సీట్ల మరుగుదొడ్డి నిర్మించుట.	5 000/-		3/-	2నెలలు
3.	జమిస్తాన్‌పూర్, శాస్త్రీనగర్‌లో 6 సీట్ల మరుగుదొడ్డి నిర్మించుట.	7,000/-	175/-	3/-	"
4.	యాకుత్‌పురాలో

వాణిజ్యభూమి

బొంబాయిమార్కెట్‌లోనూనె గింజల ధరలు పెరుగుదల

బొంబాయి ఆగస్టు 4

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో వేరుసెనగ, వేరుసెనగ నూనెల ధరలు పెరుగుదలచూపడంతో మొత్తం మీద ధరలు పెరుగుదల కనబడుచాయి. ఆముదాల ధరలో పెరుగుదల స్థిరపడగా ఇతరత్రా హెచ్చుస్థాయిలో పెరుగుదల నిలబడిపోయింది. అవిసెలు రెడీ ఆముదాలు రెడీ ధరలలో మార్పులు స్వల్పంగా ఉన్నాయి. మొత్తం మీద ఆముదాలలో 8 వేల బ్యాండీల వ్యాపారం జరిగి దోరణి నిజానంగా ఉంది.

ఆముదాలు (సెప్టెంబరు) 138-50 వద్దహెచ్చు స్థాయిలో ప్రారంభమై 138-00కి తగ్గి క్రమేణా 139-25 వరకు పెరిగి చివరకు 138-87 వద్ద ముగిసింది.

వేరుసెనగ రెడీ 84-00 వేరుసెనగ నూనె రెడీ 86-75.

అవిసెలు రెడీ 92-00.

అవిసె నూనె రెడీ 41-00

బొంబాయి స్టాక్ మార్కెట్

బొంబాయి ఆగస్టు 4

షేర్ల ధరల పోకడలు -

స్టీల్స్:- టాటా ఆర్డినరీ 107-25, 107-25, 107-00, 107-00, 107-25 (తగ్గుదల 0-25) ఇండియన్ ఐరన్ 14-40, 14-48, 14-32, 14-36, 14-24. పెరుగుదల (0-12)

టెక్ స్టయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 45-20 45-20, 45-00; 45-00, 45-10 (తగ్గుదల 0-10); సెంచరిమిల్స్ 548-50, 548-50; 545-00; 547-50, 547-50, కోహినూర్ 178-00, 174-00, 171-00; 174-00; 175-00, 172-50, (పెరుగుదల 1-50), స్టాండర్డ్ 448-00, 454-00 445-50; 454-00, 445-50 (పెరుగుదల 8-50), స్వదేశీ 165-50, 166-00 168-50, 165-00, 165-50 (తగ్గుదల 0-50).

మిశ్రమజాబితా - అపోసిమెంటెడ్ సిమెంట్ కంపెనీ 128-00, 128-50; 127-50; 128-00, 128-00; బేలాపూర్ షుగర్ 88-00, 89-50, 88-50 89-00, 89-00; బొంబాయి బర్మా పాతది 44-00; 44-20, 44-00; 44-00, 44-00, నేషనల్ రేయాన్స్ 458-50, 459-00, 455-00, 458-00, 457-50, (పెరుగుదల 0-50) హిందుస్తాన్ మోటార్స్ 14-16 14-16 13-96, 14-00, 14-16, (తగ్గుదల 0-16) ప్రిమియర్ ఆటో 68-75, 68-50. 68-30 67-80, 68-50 (తగ్గుదల 0-70) ప్రిమియర్ కన్‌స్ట్రక్షన్ 206-50. 206-50, 205-00, 206-00, 205-50, (పెరుగుదల 0-50). సిండియా 14-88, 14-88, 14-72, 14-80, 14-88 (తగ్గుదల 0-08) టాటా కెమికల్ 19-56 19-60, 19-44, 19-60, 19-52 (పెరుగుదల 0-08) టాటాలో కో 209-00, 209-00, 207-00, 208-25, 206-00, (పెరుగుదల 0-25) వోల్టాస్ 206-00, 207-00, 205-50. 205-50, 206-50 (తగ్గుదల 1-00).

(ముగింపు ధరలు)

స్టీల్స్:- టాటా ఆర్డినరీ 107-00. ఇండియన్ ఐరన్ 14-36.

టెక్‌స్టయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 45-00. సెంట్రల్ ఇండియా 41-00 సెంచరిమిల్స్ 547-50, ఇండియా యునైటెడ్ ఆర్డినరీ 2-88, ఇండియా యునైటెడ్ డిఫర్డ్ 0-54. కోహినూర్ 174-00, స్టాండర్డ్ 454-00, స్వదేశీ 165-00.

మిశ్రమజాబితా.- అపోసిమెంటెడ్ సిమెంట్ కంపెనీ 128-00, బేలాపూర్ షుగర్స్ 89-00, బొంబాయి బర్మా పాతది 44-00 బొంబాయి డైయింగ్ 1-38, ఇండియన్ కాపర్ 2-46, నేషనల్ రేయాన్స్ 458-00, హిందుస్తాన్ మోటార్స్ 14-00 ప్రిమియర్ ఆటో 67-80 ప్రిమియర్ కన్‌స్ట్రక్షన్ 206-00, సిండియా స్టీల్ 14-80, టాటా కెమికల్ 19-60 టాటాలో కో మోటర్స్ 208-25, వోల్టాస్ 205-50 ముకుంద్ ఐరన్స్ 13-24 ఫిలిప్స్ 123-75. టాటా మిల్స్ 80-75, ఒరిస్సా సిమెంట్ 9-72, నవరాష్ట్ర పూర్ 9-80, టాటాఆయిల్స్ 60-50 వాల్‌చంద్‌నగర్ 104-00, విమ్‌కో 185-50.

హైదరాబాద్ స్టాక్ మార్కెట్

హైదరాబాదు, ఆగస్టు 4

హైదరాబాద్ స్టాక్ [illegible] లో నేడు [illegible] వ్యాపారం [illegible] అన్ని [illegible] ముగింపు ధరల స్థాయిలోనే ఉన్నాయి.

ముగింపు ధరలు

(ఆగస్టు 4)

ఆర్డినరీ షాటాల జాబితా:

టెక్ స్టయిల్స్. ఆజమ్ జాహి 40-00, జి. వి. ఆర్ 50-00. ఎమ్.ఎస్. కె. 1-00; సిరిసిల్క్ 7-12, ఉస్మాన్ పాహి 25-00; సూర్యలక్ష్మి 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 50-00: పన్‌గన్ టెక్స్‌టయిల్స్ 100-00; తెలంగాణా స్పిన్నింగ్ 10-00, విజయా స్పిన్నింగ్ 10-00: ఆంధ్రా కాటన్ 100-00: మదనపల్లి స్పిన్నింగ్ 25-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మా స్యూటికల్స్ 10-50. కెమికల్ ఫెర్టిలైజర్స్ 6-37. బయో కెమికల్ అండ్ సింథెటిక్స్ 3-10; కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 9-12; హిందుస్తాన్ పోలిమర్స్ 100-00.

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 11-25; ఆంధ్రప్రదేశ్ పేపర్ 100-00.

సుగర్స్:- నిజామ్ 39-66.

ఇంజనీరింగ్స్:- అల్విన్ మెటల్స్ 11-25. మోపెడ్ ఇండియా 10-00, ఆంధ్రాఫౌండ్రి 10-00.

మిశ్రమజాబితా:- సింగరేణికాలరీస్ 8-40; వజీర్ సుల్తాన్ 23-50; తుంగభద్రా ఇండస్ట్రీస్ 13-08; హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 5-75; ఆస్బెస్టాస్ సిమెంట్స్ 30-00, ఇండియన్ డెటోనేటర్స్ 108-83. ఆటోఫిన్ లిమిటెడ్ 45-00; ఉషా కిరణ్ రేపన్ 10-00; ఉషాఫ్లోర్ 10-00.

ప్రిఫరెన్స్ షాటాల జాబితా:- సిర్ సిల్క్ 6 శాతం 125-00. ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.5 శాతం 100-00 సూర్యలక్ష్మి కాటన్ 9.5 శాతం 10-00. తెలంగాణా స్పిన్నింగ్ 9.3 శాతం 100-00 పన్‌గన్ టెక్‌స్టయిల్స్ 9.5 శాతం 100-00. ఆంధ్రా కాటన్ 9.5శాతం 100-00, మదనపల్లి స్పిన్నింగ్ 9.5శాతం 50-00. నిజామ్ సుగర్ 5 శాతం 15-25. నిజామ్‌సుగర్ 4 శాతం 13-25. సిర్పూర్ పేపర్ 6 శాతం 80-00, ఆంధ్రప్రదేశ్ పేపర్ 9.5 శాతం 10-00. వజీర్ సుల్తాన్ 7 శాతం 76-00. పన్యమ్ సిమెంట్స్ 9.3 శాతం 92-55. ఆంధ్రా ఫౌండ్రి 9.5 శాతం 100-00. ఉషాఫ్లోర్ 10 శాతం 10-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు :-

ఆంధ్ర ప్రదేశ్ రుణం 4 3/4 శాతం (1976) 88-00. 4 1/2 శాతం (1974) 88-00. 4 1/4 శాతం (1970) 90-00 (1971) 88-00. 4 శాతం (1967 95-00. (1968) 94-00, (9169) 93-00. (1971) 86-00. 5 1/2 శాతం (1977) 93-00. (1978) 92-00. హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/2శాతం (1970) 92-00 4 3/4 శాతం (1975) 94-00. 5 శాతం (1976) 88-00. 5 3/4 శాతం (1977) 89-00. (1978)

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

రైల్వేలు:- ఎన్. ఎస్. రైల్వే 5 శాతం 210-00, 6 శాతం 220-00.

నగర మార్కెట్

హైదరాబాదు, ఆగస్టు 4

రెడీధరలు:-

ఆముదాలు 138-00

ఆముదం 29-00

వేరుసెనగ 140-00

వేరుసెనగనూనె 86-00

వేరుసెనగపిట్టు 40-00

యూనిట్ ధర

బొంబాయి, ఆగస్టు 4

రేపటి రోజున యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపుధర 10-05 తిరిగి కొనుగోలుధర 10-00.

మద్రాసు స్టాక్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 4

మద్రాసు స్టాక్ మార్కెట్‌లో ఈ వారాంతపు వ్యాపారం నేడు అణగిమణగిసాగి బేరాలు క్లియర్డ్ సెక్యూరిటీల జాబితాలోని మూడు కంపనీల షాటాలలో జరిగాయి.

సుగర్స్‌లో డక్కన్ సుగర్స్ షాటాలు 5 పైసలు పెరిగి చేతులు మారాయి.

ప్లాంటేషన్స్‌లో బ్లూమౌంటెన్స్ షాటాలధర ఒక్కపైసా మాత్రం పెరిగగా కాన్సాలిడేటెడ్ కాఫీషాటాల ధర 15 పైసలు పెరిగింది.

ముగింపు ధరలు ఆగస్టు 4

హాయిజాబితా. డక్కన్ సుగర్స్ 5-70 బ్లూమౌంటెన్స్ 2-07. కొచ్చిన మలబార్స్ 6-25. నవ్వాల టెడ్ [illegible] 23-75 [illegible] 2-00, [illegible] 3-75 [illegible] 28-25

నిజామాబాదుజిల్లా రెవెన్యూ అధికారుల సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఆగస్టు 4

నిజామాబాదుజిల్లా రెవెన్యూ అధికారులు ఇటీవల సమావేశమై వాతావరణ పరిస్థితులు పొదుపు, ఉద్యమ ప్రగతి భూముల కేటాయింపు, శిస్తు వసూళ్ళు మొదలైన అంశాలపై చర్చ జరిపారు. సమావేశానికి కలెక్టర్ పర్సనల్ అసిస్టెంట్ శ్రీ కె. నరసింహారావు అధ్యక్షత వహించారు.

నిజామాబాదునుండి బీహార్ కు 847 క్వింటాళ్ళ బియ్యం

నిజామాబాదు కలెక్టర్ శ్రీ టి. ఎల్. శంకర్ అధ్యక్షతన బీహార్ కరువు బాధితుల సహాయ కమిటీ జిల్లా శాఖ సభ్యుల సమావేశం జరిగింది. నిజామాబాదుజిల్లానుండి 847 క్వింటాళ్ళ బియ్యమును బీహార్ కరువు ప్రాంతాలకు పంపినట్లు కమిటీ కార్యదర్శి సమావేశ సభ్యులకు తెలిపారు.

జిల్లా అధికారుల కమిటీ సమన్వయ సమావేశం

ఇటీవలి నిజామాబాదు కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం ఎలుకల నిర్మూలన కార్యక్రమం అమలుకు జిల్లాలోని పంచాయతీ సమితులలోని ఒక్కొక్క గ్రామాన్ని ఎంపిక చేయడానికి నిశ్చయించింది.

లక్ష్మి 58-00. మదుర 15-35 సౌత్ ఇండియా విస్కోజ్ 112-00. తిరువాన్కూర్ రేయాన్స్ 19-20 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 13-20. అశోక్ లీల్యాండ్ 5-35 రామియాసిమెంట్స్ 11-20. ఇండియా సిమెంట్స్ 5-42. మెట్టూరు కెమికల్స్ 7-70.

నగదుజాబితా:-

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2శాతం (19892-055) 4 1/2 శాతం (1986) 92-25. మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 95-00. 4 1/4 శాతం (1972) 91-42, 4 1/2 శాతం (1974) 89-87.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంక్ 146-50, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 128-00, పంజాబ్- నేషనల్ బ్యాంకు 19-75.

సుగర్స్:- ఆంధ్రా 11-14. కావేరి 60-00, ఇ.ఐ.డి. 16-35 కె.సి.పి. 11-90, మైసూర్ 8-50.

రబ్బర్స్:- కైలాస్ 5-35, మలంకరా 23-87, రాజగిరి 14-55, నైకుందం 22-00.

టీ:- దేవషోలా 25-30; హైలెబిరియా 9-50; హైలాండ్ 12-40, నాన్‌సుచ్ 18-15; పార్క్‌సైడ్ 33-25, పీర్ మెడ్ 21-34; యునైటెడ్ నీలగిరి 18-75.

కాఫీ :- కాఫీల్యాండ్స్ 18-00, రాజేంద్ర 18-50.

టెక్ స్టయిల్స్:- బెంగుళూరువులెన్స్ 120-00. బకింగ్‌హామ్స్ 96-00; కోయంబత్తూరు కాటన్ 100-50; కోయంబత్తూరు వయోనీర్ 115-00; ధనలక్ష్మి 118-70; మెట్టూరు 170-00 ప్రిమియర్ 111-00, రాజశ్రీ. 48-07: వాసంత్ 140-00. వెంకటేశ్వర 110-76.

సిమెంట్స్:- ఒరిస్సా 9-60.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 3-90; తిరువాన్కూర్ కెమికల్స్ 19-37.

ట్రాన్స్‌పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00; ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 117-66.

మిశ్రమ జాబితా:- బిన్ని 179-00. కార్బొరండమ్ 155-00 మద్రాస్ రబ్బర్ 10-15: ప్యారికన్ఫెక్షనరీ 2-28: ర్యాలీ ఇండియా 115-50: టెక్‌స్టూల్స్ 64-50: యునైటెడ్ బ్రెవెరీస్ 10-58, వెస్టరన్ ఇండియా ప్లైయుడ్స్ 133-00.

బొంబాయి మార్కెట్

శుక్రవారం, 4-8-1967

వెండిరెడి	380-00
బంగారు	325-00
మిరియాలు	187-00
సాదరనము	150-00
పుదీన	91-00
కర్పూరం	27-00
కొబ్బరినూనె	50-00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దది	84-00
నిజాం	86-00
కోరమాండల్ రెడి	91-00
వేరుసెనగ నూనె	87-00
అవిసె చిన్నవి	87-00
అవిసె పెద్దవి రెడి	92-00
అవిసెనూనె రెడి	41-00
ఆముదాలు (మద్రాసు)	67-50
ఆముదాలు పెద్దవి	68-50
ఆముదం మొదటి	32-00
ఆముదం రెండవ	28-25

ఆర్థిక మాంద్యస్థితి పరిశీలనకై ఉన్నతాధికారసంఘం

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 4 (యు ఎస్.ఐ.. పి. టి. ఐ)

ఆర్థిక మాంద్యంవల్ల ఉత్పన్నమైన సమస్యల పరిశీలనకై ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి అధ్యక్షతన ఒక ఉన్నతాధికార సంఘాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నేడు నియమించనది.

ఈ సంఘంలో వాణిజ్య, పారిశ్రామికాభివృద్ధి. ఆహార వ్యవసాయం, ప్లానింగ్, నీటి పారుదల. విద్యుచ్ఛక్తి, శాఖల మంత్రులు, మరికొందరు పార్లమెంటు సభ్యులు సభ్యులుగా ఉంటారు.

ఆర్థిక మాంద్యంపై నేడు అసమగ్రంగా చర్చ జరిపిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశం, ఆదివారంనాడు విషయంపై మరింత వివరంగా చర్చ జరుపుతుంది. ఆర్థిక మాంద్యం సమస్యలు, వాటికి పరిష్కారం సాధించడానికి వీలుకల్పించే మార్గాలను గురించి ఈ ఉన్నతాధికార సంఘం సమర్పించిన పత్రంపై ఈ సమావేశం చర్చ జరుపుతుంది.

కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తున్న స్వాతంత్ర్యసప్తాహోత్సవాలలో పాల్గొనడానికై మంత్రులు, పార్లమెంటు సభ్యులు సుమారు 30 మందిని వివిధ రాష్ట్రాలకు పంపించాలని కూడా ఈ పార్టీ నిర్ణయించింది.

ఆర్థిక మాంద్యంపై నేటి సమావేశంలో శ్రీ రామిరెడ్డి చర్చను ప్రారంభిస్తూ, ప్రస్తుత ఇబ్బందులకు ప్రధాన కారణం వ్యవసాయోత్పత్తులు పడిపోవడమేనని అన్నారు. ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించుకుంటే ధరల పెరుగుదల, ఆర్థిక ఇబ్బందులు అంతరించిపోతాయని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితికి ప్రధాన పరిష్కారమార్గం వ్యవసాయానికి ఆవసరమైనంత నీరు సరఫరా చేయడమేనని ఆయన అన్నారు. భూగర్భ జలాల వ్యవహారాల బోర్డు నొకదానిని ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు.

ప్రభుత్వ రంగంలో కొత్త పరిశ్రమలను వెలకొల్పడానికి ముందు, ఉన్నదున్న పరిశ్రమలు పనిచేస్తున్న తీరును, వాటి మంచి చెడ్డలను పరిశీలించాలని. పారిశ్రామికాభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికై రాజకీయ వాతావరణాన్ని పరిశుద్ధం చేయాలని, ఘేరావ్‌లను అంత మొందించాలని శ్రీ జె. ఎస్. హజారీ అన్నారు. ఒక రాష్ట్రంలో ప్రభుత్వ రంగపరిశ్రమను వెలకొల్పడానికి పూర్వం ఆ రాష్ట్రాన్ని పూర్తిగా విశ్వసించాలని పరిశ్రమల భద్రతకు, రక్షణకు పూర్తి హామీ ఉండేటట్లుగా ఆ రాష్ట్రంతో ఏర్పాట్లు చేసుకోవాలని ఆయనఅన్నారు

ఈ పరిశ్రమలలో తరచుగా ఆడిట్ జరిపించాలని శ్రీ టి. చెంగల్వరాయన్ అన్నారు. నాల్గవ పంచవర్ష ప్రణాళిక స్వరూపస్వభావాలగురించి తుదినిర్ణయం ఇంకా జరగక పోవడంవల్ల పారిశ్రామిక వేత్తలు, రైతులు నిస్పృహచెందుతున్నారని ఆయన అన్నారు. వాస్తవ దృష్టితో చూస్తే ఆర్థిక మాంద్యం చారిత్రిక పరిణామంలో సహజర అయేదని ఆయన అన్నారు.

ఉత్పత్తిని పెంచడం అవసరం అన్న గుర్తింపు దేశప్రజలలో కలగడం అత్యవసరంఅని శ్రీఎ.జి. కులకర్ణి అన్నారు. భారీ పరిశ్రమలకు వ్యవసాయోత్పత్తి పెన్నెముకవంటిదని, అభివృద్ధి పథకాలలో వ్యవసాయానికి అగ్రస్థానం అభివృద్ధిమైన స్థానం అభించాలని ఆయన అన్నారు. వినియోగదార్లను అందుబాటులో ఉండేవిధంగా జీవితావసర వస్తువుల ధరలను తగ్గించాలని ఆయన కోరారు.

అధికధరల కారణంగా వస్తువులకు మార్కెట్ పడిపోయిందని దీనివల్ల ఉత్పత్తి దెబ్బతిన్నదని శ్రీ కాశీనాథ్ పాండే అన్నారు. అన్నిటికంటే తీవ్రంగా దెబ్బ తిన్నది చక్కెర, ఇంజినీరింగ్ పరికరాలు, నూలు. దీన్లో పరిశ్రమలని ఆయన అన్నారు. చక్కెరపై కంట్రోలును తొలగించాలని ఆయన సూచించారు.

అంచనాల సంఘం సిఫార్సుల అమలుకై యంత్రాంగం సమస్య

లోక్‌సభలో వెంకట సుబ్బయ్య వివరణ

న్యూఢిల్లీ. ఆగస్టు 4 (పి.టి ఐ)

అంచనాల సంఘం సిఫార్సులను ప్రభుత్వం అమలు చేయడం గురించి తదుపరి పరిశీలన జరుగుతున్నదని, అందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడమే పార్లమెంటు, స్పీకర్ మాత్రమే నిర్ణయం గైకొనవలసిన ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య నేడు లోక్ సభలో చెప్పారు.

ఒకసారి జరిగిన తప్పులే మళ్ళీ మళ్ళీ జరుగుతున్నాయని, ప్రభుత్వం ఒకసారి చేసినటువంటి హామీలనే మళ్ళీ మళ్ళీ చేస్తున్నదని అంచనాల సంఘం పరిశీలనలో వెల్లడి అయినదా? అంటూ 40 వ నియమం క్రింద శ్రీ మధులిమయే అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ వెంకట సుబ్బయ్యవై మాటలుచెప్పారు. ఈ తప్పులు. అపోహలు. పునరావృతం కాకుండా ఈసంఘం ఎటువంటి గట్టి చర్యలు గైకొనదలచింది అనికూడా ఆయన ప్రశ్నించారు ప్రభుత్వ చర్యలు గైకొనేటట్టు చూడడానికి నియమితమైన ఉపసంఘం లోక్‌సభకు 13 నివేదికలు సమర్పించిందని శ్రీ సుబ్బయ్య చెప్పారు. సభకు సమర్పించిన 715 సిఫార్సులలో ప్రభుత్వం 899 శాతం అంటే 643 సిఫార్సులను ఆమోదించిందని, 44 సిఫార్సుల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన సమాధానాల దృష్టిలో ఈ సిఫార్సులను అమలుజరపడం గురించి ఈ సంఘం పట్టుబట్టి దలచుకోలేదని ఆయన చెప్పారు. 21 సిఫార్సుల విషయంలో ఈ సంఘానికి ప్రభుత్వానికి అంగీకారం కుదరలేదు. ఒక సిఫార్సు విషయంలో ప్రభుత్వం ఇంకా సమాధానం అందచేయలేదు. ప్రభుత్వ సమాధానంకోసం ఎదురు చూడకుండాగానే ఈ సంఘం తనసిఫార్సులకు తుది రూపం ఇచ్చింది అని ఆయన వివరించారు.

పబ్లిక్ అకౌంట్స్‌కమిటీ అంచనాల సంఘం, ప్రభుత్వరంగ పరిశ్రమల సంఘాలగురించి ఈప్రస్తుత సమావేశంలోనే చర్చజరగాలని శ్రీ లిమయే కోరారు.

'జలసమాధి' కై నిర్ణయించుకున్న తల్లి, కొడుకుల అరెస్టు

అహ్మదాబాద్, ఆగస్టు 4 (యు.యస్.ఐ)

ఆహారసమస్యపట్ల ప్రభుత్వపైఖరి పట్ల నిరసనగాఆదివారంనాడు, జమునా నదిలో దూకి ఆత్మాహుతి చేసుకొనడానికై నేడు ఢిల్లీకి బయల్దేరిన తల్లి, కొడుకులనిదరిని రైల్వే పోలీసులు అరెస్టుచేసారు.

ఢిల్లీ వెడుతున్న జనతాఎక్స్‌ప్రెస్‌లో ఎక్కుతూ ఉండగా రైల్వే పోలీసులు వారిని ఇరువురిని అరెస్టు చేసారు.

అహారకొరతను తొలగించి ప్రజల ఇబ్బందులను తీర్చడంలో ప్రభుత్వం వైఫల్యంపట్ల నిరసనగా "జలసమాధి" కావాలని ప్రముఖసంఘసేవకుడు శ్రీ నారాయణభాయ్ వాఘేలా, అతని వృద్ధమాతనిర్ణయించుకున్నారు. నారాయణభాయి వయస్సు 38సంవత్సరాలు, అతనితల్లి వయస్సు 72 సంవత్సరాలు.

వారుభయులూ నేడు తెల్లవారుఝామునే ఇంటినుండి బయల్దేరి మహాకాళి దేవాలయానికివెళ్ళి అక్కడప్రార్థన ముగించుకొని రైల్వేస్టేషన్ దరుకున్నారు. రైల్వేపోలీసులు వారిరువురినీ స్టేషన్లో అరెస్టు చేశారు.

ఆహార ధాన్యాలు అక్రమంగా నిల్వచేయడాన్ని, బ్లాక్ మార్కెట్ వ్యాపారాన్ని నిషేధిస్తూ ఆర్డినెన్సుజారీ చేయాలని కోరుతూ శ్రీ వాఘేలా గతనెలలో ఉపప్రధాని మొరార్జీ దేశాయికి ఒకలేఖ వ్రాసారు. ఆగస్టు 9వ తేదీలోగా ఆర్డినెన్సుజారీ చేయని పక్షంలో తాను, తన తల్లి ఆత్మాహుతికి పూనుకోగలమని ఆలేఖలో తెలియజేశారు.

అయితే శ్రీ వాఘేలాకు మొరార్జీ దేశాయి వ్రాసిన సమాధానంలో "ఆర్డినెన్సులు జారీచేయడంవల్ల ఇలాంటి సమస్యలుపరిష్కారం కావని" అన్నారు ప్రస్తుతంఉన్న చట్టాలనే ప్రజలలోని అన్నివర్గాలప్రజలు పాటించి అక్రమనిల్వలను, బ్లాక్‌మార్కెట్టును అరికట్టడానికి కృషిచేయాలని శ్రీ మొరార్జీ సలహా ఇచ్చారు.

మొరార్జీ దేశాయి సమాధానం "అసంతృప్తికరం"గా ఉన్నదని శ్రీ వాఘేలా అన్నారు.

లోగడ 1958 సంవత్సరంలో శ్రీ వాఘేలా ఇలాంటి కోర్కెల సాధనకోసమే ప్రధానిసహాయ నివాసగృహం మందు నిరాహారదీక్ష ప్రారంభించారు. అయితే (సహాయ) అభ్యర్థనపై శ్రీ వాఘేలా తనదీక్షను విరమించుకున్నారు.

రాజ్యాంగ సవరణపై నాథ్‌పాయ్ బిల్లు కమిటీకి నివేదన

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు.ఎస్.ఐ)

శ్రీ నాథ్‌పాయ్ ప్రవేశపెట్టిన రాజ్యాంగ చట్టం సవరణ బిలును, 45 మంది రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడిన కమిటీకి నేడు రాజ్యసభ నివేదించినది. రాజ్యాంగ చట్టంలోని ప్రాథమిక హక్కుల ప్రకరణతోపాటు పరిహారాన్ని నిర్ణయించే హక్కులను పార్లమెంటుకు కలుగజేసే నిమిత్తమై ఈ బిల్లును ప్రతిపాదించారు.

ప్రాథమిక హక్కులను కుదించే విధంగా రాజ్యాంగచట్టాన్ని సవరించే హక్కుపార్లమెంటుకులేదని ఫిబ్రవరిలో సుప్రీంకోర్టుయిచ్చిన తీర్పుదృష్ట్యా శ్రీ నాథ్‌పాయ్ ఈబిల్లు రూపొందించారు.

నేడు రాజ్యసభలో 9 గంటలపాటు చర్చించిన అనంతరం బిల్లును స్వతంత్ర పార్టీ, జనసంఘసభ్యులు వ్యతిరేకించారు. సెలక్షన్‌కమిటీ సభ్యత్వం స్వీకరించడానికి ఈరెండుపార్టీలు నిరాకరించాయి.

16మంది లోక్‌సభ సభ్యులతో కూడిన సెలక్షన్‌కమిటీకి తమబిలునుఅప్పగించవలసిందిగా శ్రీ నాథ్‌పాయ్ ప్రథమంగా ప్రతిపాదించారు.

కాని ఈ బిల్లును, రెండుసభలకు రెండిన సంయుక్త సెలక్షన్‌కమిటీకి అప్పగించాలని ప్రభుత్వం సవరించింది. ఈ సవరణకు అనుకూలంగా 67, వ్యతిరేకంగా 35 వోట్లు వచ్చాయి.

టెలిఫోన్ నంబర్లలో మార్పులు

హైదరాబాద్, ఆగస్టు 4

టెలిఫోన్ సదుపాయాలను ఇప్పట్లో కలుపు మెరుగుపరిచే ఉద్దేశంతో, ప్రస్తుతం గాలిగూడ ఎక్స్‌ఛేంజి క్రింద ఉన్న దాదాపు 61 టెలిఫోన్లను, 1967 ఆగస్టు 6వ తేదీనుండి తార్‌నాకా ఎక్స్‌ఛేంజికి మార్చుతున్నారు. ఈ ఫోన్ల నంబర్లలో మొదటి రెండు అంకెలు, ఇక నుంచి 71 అవుతాయి. నంబర్లు మారిపోతున్న ఈ టెలిఫోన్లను పెట్టుకున్న వారికి, ఆ విషయాన్ని, విడివిడిగా పోస్ట్‌ద్వారా తెలియపరచడమయింది.

ఈ సారి తెలుపబడే హైదరాబాద్ టెలిఫోన్ నంబర్ల పుస్తకంలో, ఆయా ఫోన్‌లకు ఇచ్చిన కొత్త నంబర్లను తెలియచేస్తారు.

పాఠశాలలో నైతిక విద్యా బోధనకై పాఠ్యగ్రంథాలు

న్యూఢిల్లీ ఆగస్టు 4 (పి.టి.ఐ)

పాఠశాలకు నైతిక విద్యను బోధించేటందుకై ప్రత్యేకంగా నియమించబడిన సంపాదకుల బోర్డుచే వ్రాయబడిన ఒక పుస్తకం నాలుగు రోజులలో వెలువడగలదని, విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన నేడు రాజ్యసభలో తెలియచేశారు.

విద్యార్థులకు ఆదర్శవంతమైన విద్య నేర్పడంద్వారా వారిలో నీతి నిజాయితీలను పెంపొందించగలమని శ్రీ ఎ. పి. మిశ్రా ఇచ్చినసలహాకు సమాధానంగా "మనము బాలలకు పవిత్రమైన వేదాంతాన్ని గాని, ఇజాన్ని" గాని మారిపోయకూడదని అన్నారు.

విద్యార్థులలో, జాతీయ పురోభివృద్ధి కార్యక్రమాలు, నీజాయితీ, సహనము దేశభక్తి, క్రమశిక్షణ, సంఘంలో జాతులు సమరస్యగ్న వారియెడల దయాదాక్షిణ్యాలు, ధైర్యసాహసాలను చిన్నతనం నుండే అభివృద్ధి పరచేటందుకు తగిన పుస్తకాలు ఉండాలని డాక్టర్ సేన్ అన్నారు.

ఈ గుణాలను విద్యార్థులకు బోధించే నిమిత్తమై తగిన పాఠ్య గ్రంథాలను రచించేటందుకై జాతసంపాదకుల బోర్డును నియమించాలని ఆయన తెలియ జేశారు.

పాఠశాలలలోను, కళాశాలలోను, నైతిక విద్యపై ప్రభుత్వ విధానాన్ని పార్లమెంటులో ఆగస్టు 7వ తేదీన చర్చించగలదని కేంద్రలో విద్యాశాఖ హోయమంత్రి (శ్రీ) షేర్ సింగ్ తెలియజేశారు గత ఏప్రిల్ మాసంలో జరిగిన రాష్ట్ర విద్యామంత్రుల సమావేశంలో పాఠశాలలలోను, విద్యాలయాలలోను నైతిక విద్యా విధానంపై ప్రతిపాదించిన తీర్మానాలను రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు రావడం జరిగిందని, ఉత్తర ప్రదేశ్ తప్ప మిగతా అన్ని రాష్ట్రాల నుండి సమాధానాలు కూడా వచ్చాయని శ్రీ సింగ్ శ్రీ ఎమ్. పి. భార్గవా తెలియజేశారు. విద్యా విధానంపై పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదనలు. విద్యామంత్రుల సమావేశంలోని తీర్మానాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని డాక్టర్ త్రిగుణసేన్ తెలియజేశారు.

ఆంధ్రప్రజలకొరకు, ప్రధానిఇందిరాగాంధీకి యంత్రపాచలం అందించిన కానుకలు!

మెగ్గతొడిగిన ఎర్రగులాబీ

కె.ఎ.అబ్బాస్ రచన

దొడ్డారిభరద్వాజ అనువాదం

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి పీఠిక

16 పేజీలంపాటు చక్కని చిత్రం

పావుప్రతి రు5/- మేలుప్రతి రు7/- డీలక్స్‌ప్రతి రు10/-

ఇందిరాగాంధీ జీవితకథ - వ్యక్తిని వ్యక్తిత్వాన్ని, మనిషిని మనసును, ప్రజలనాడిని ప్రజాస్వామ్యవాదిని తంత్రనాయకత్వంకంటే పాలనాదక్షతను, అనుభవాలను మరుసటి మెరుసటి తేజోమయమైన అద్భుత కథను.

ఆగస్టు 31, 1967 లోగా 2 ప్రతులకొనుగోలు ఒకేమారు, ముందుగాడబ్బుకట్టి తెప్పించుకునే వారికి పావుప్రతులు వెల రు8/- మాత్రమే!

పోస్టేజీ ఉచితం

జ్యోతిరత్నం

జవహర్ దివ్యజీవితాన్ని తేటపాటల్లో కలకండ పాకంలో

డా॥ సి. నారాయణరెడ్డి

చిత్రించిన రమణీయ ప్రతిభాకృతి

అలంకరణ. ముఖచిత్రం-బిట్రా

పావుప్రతి రు4/- మేలుప్రతి రు5/- డీలక్స్‌ప్రతి రు7/-

కవి కాంతివనం సందర్శిస్తాడ

అంజలి

నేటి నుండి గురువారం వరకు
రోజూ ఉదయం 10-00 గంటకు
"పక్కలో బల్లెం"
రాజశ్రీ, కాంతారావు నాగభూషణం
గమనిక, అంజలి చిత్రం సరిగా
10-00 గంటలకు ప్రారంభమగును
7-8-67 సోమవారం నుండి
మధ్యాహ్నం 12-30 గంటకు
"మహామంత్రి తిమ్మరుసు"

7వ వారం!
పోస్టర్లకు ప్రధానమైన
వినోదాత్మక చిత్రం
గౌరీ ప్రొడక్షన్స్ సమర్పించు
దేవుని గెలిచిన మానవుడు

దర్శకత్వం: సంగీతం
కె. కృష్ణమూర్తి, రాజన్ నాగేంద్ర
కాంతారావు, రాజశ్రీ, చలం,
వాణిశ్రీ, మిక్కిలినేని, గీతాంజలి,
విజయలలిత, పద్మప్రియ,
దీపక్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు.
2-30, 6-00, 9-30
త్రోవుమార్కు: సెలెక్టు - బోలారం
-పూర్ణా రిలీజ్-

15వ వారం!

కుటుంబం నెలఖర్చును 1500 కు పరిమితం చేయాలని సూచన

లోక్‌సభలో డాక్టర్ లోహియా తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు ఎన్. ఐ)

మనదేశంలో కొద్దిమంది చేతుల్లోనే ధనరాసులు కేంద్రీకృతం కావడం అంతరించేరోజు వస్తుందని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు లోక్‌సభలో శోన్యంచేప్పారు.

అయితే కుటుంబవ్యయాన్ని నెలకు 1500 రూపాయలకు మించకుండా పరిమితంచేసే సమస్యకు నిపుణుల సంఘానికి అప్పగించాలన్న డాక్టర్ రామ్ మనోహర్ లోహియా (ఎస్ ఎస్.పి) సూచనను ఆయన అంగీకరించలేదు.

ఈవిధంగా సూచిస్తూ డాక్టర్ లోహియా ప్రతిపాదించిన తీర్మానాన్ని ఒక్క స్వతంత్రపార్టీ మినహా అన్ని పార్టీలు సమర్థించాయి స్వతంత్ర పార్టీ పక్షాన శ్రీ ఎస్.కె సోమాని మాట్లాడుతూ డాక్టర్ లోహియా సూచన 'మూర్ఖమైంది'', అనాలోచితమైనది'' అని అన్నారు.

ఫరల్ బడ్జెట్‌పై చర్చ జరుగుతున్నప్పుడుకూడా డాక్టర్ లోహియా ఇదే సూచన చేయగా శ్రీ మొరార్జీ దానిని వ్యతిరేకించారు. ఈ తీర్మానాన్ని తిరస్కరిస్తూ నేడు వాదించినట్టుగానే ఆనాడు కూడా వాదించారు.

డాక్టర్ లోహియా సూచించిన విధంగా పరిమితి విధిస్తే మనకున్న విధంగానూ వేయినోట్లు లభించవని శ్రీ మొరార్జీ వాదించారు. లక్షరూపాయలకు పైగా సంపాదిస్తున్న వారు దేశంలో కొద్దివేల మంది మాత్రమే ఉన్నారనీ వారివద్ద పన్నులు వగైరాల రూపంలో 92 శాతం వరకు రాబట్టుకొంటూనే ఉన్నామని వ్యయంపై పరిమితి విధించడం వల్ల కొద్ది కోట్ల రూపాయలకంటె ఎక్కువగా లభించదని ఆయన వాదించారు.

డాక్టర్ లోహియా సమాధానమిస్తూ ఉపప్రధాని ఇచ్చిన గణాంక వివరాలను ఖండించారు మంత్రులు, ఉన్నతాధికారులు, ఇతర రాష్ట్రాల వేతనాలు పొందుతున్న అధికారులు అనుభవిస్తున్న భోగాల వ్యయం చాలాపెద్ద సంఖ్యలో ఉంటున్నదని ఆయన అన్నారు. శ్రీ నిజామాని తీవ్రవిమర్శను ఖండిస్తూ, ఎంగారం వెండి పాత్రల రూపంలో ధనవంతులపద్ద 15 వేల కోట్ల రూపాయల సంపద నిరుపయోగంగా పడిఉన్నట్టు తనకు స్వతంత్రపార్టీ చెప్పిందని డాక్టర్ లోహియా అన్నారు.

డాక్టర్ లోహియా సమాధానం చెప్పిన తరువాత ఈ తీర్మానంపై సభలో వోటింగ్ జరగగా తీర్మానానికి అనుకూలంగా 73, వ్యతిరేకంగా 128 వోట్లు రావడం వల్ల అది వీగిపోయింది.

నదీజలాల సమస్యపై ప్రధాన న్యాయమూర్తి తీర్పు కోరాలని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు ఎన్,ఐ)

నాగార్జునసాగర్ ఆనకట్టపై క్రెస్ట్ గేట్ల నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం చెప్పడానికి కేవలం అపోహలే కారణమని పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టును రెండు దశలలో నిర్మించడమన్న సమస్యేలేదని, డామ్ అంతా కలిసి ప్రాజెక్టవుతుందనీ. ఈ గేట్లు దానిలో 2వ భాగమేనని శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో వివరించారు.

ఆనకట్టకు ఈ గేట్లు ఎంతో అవసరమనీ గేట్లు లేనిపక్షంలో పది పన్నెండు లక్షల ఎకరాలకు మాత్రమే నీరు సరఫరా చేయవచ్చనీ, 22 లక్షల ఎకరాల భూమి సాగుకు సరఫరాకై 264 శతకోటి ఘనపుటడుగుల నీరు నిల్వ చేయడానికి వీలుగా ఆనకట్ట నిర్మాణానికి 1963 సంవత్సరంలో కేంద్రం ఆమోదించినదనీ, గేట్లు నిర్మించని పక్షంలో 70 శతకోటి ఘనపుటడుగులనీరు మాత్రమే నిల్వచేయవచ్చుననీ, గేట్లు నిర్మించిన తరువాతకూడా 190 శతకోటి ఘనపుటడుగులను మించిన నీరు నిల్వచేయలేమని శ్రీ తెన్నేటి వివరించారు

నదిలో నీటి కోసం మహారాష్ట్రపై ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా ఆధారపడి ఉన్నది వివరిస్తూ, 88 శతకోటి ఘనపుటడుగుల నీరు నిల్వచేసే కోయినా ఆనకట్టను ఆంధ్ర ప్రభుత్వానికి తెలియకుండా 98 శతకోటి ఘనపుటడుగుల నీరు నిల్వచేసే విధంగా ఎత్తునుపెంచి మహారాష్ట్ర ప్రభుత్వం ఈ నీటిని అరేబియా మహాసముద్రం పాలౌతోందని శ్రీ తెన్నేటి అన్నారు.

ఈ వివాదం పరిష్కార బాధ్యతను సుప్రీమ్‌కోర్టు ప్రధానన్యాయమూర్తికి అప్పగించాలని ఆయన ఏవిధంగా తీర్పు చెప్పినా అన్ని పక్షాలవారు దానికి కట్టుబడి ఉండాలనీ, 1951 సంవత్సరంలో కుదుర్చుకున్న ఒప్పందం,ఆతర్వాతకుదుర్చుకున్న ఒప్పందాలు అమలును నిర్బంధం చేస్తూ చట్టాలేవీ లేవుకనుక ఈ ఒప్పందాల వల్ల ప్రయోజనంలేదని శ్రీ తెన్నేటివిశ్వనాథం చెప్పారు.

చర్చల ద్వారా ఈ వివాదాన్ని పరిష్కరించడానికై కేంద్ర ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టర్ కె. యల్.రావు చేస్తున్న ప్రయత్నంవల్ల ప్రయోజనమేమీ లేదని, ట్రిబ్యునల్ ద్వారా పరిష్కారమయ్యేవరకు ఈ వివాదం ఈ విధంగా రాజుకుంటూనే ఉంటుందని శ్రీ తెన్నేటి అన్నారు.

నగరంలో నేడు

తెలుగు ఉర్దు పాఠశాలలలో సాంప్రదాయ పద్ధతులు, ఆధునికరీతులు అనే అంశంపై ఎగ్జిబిషన్ క్లబ్‌లో సాయంత్రం చర్చాగోష్ఠి జరుగుతుంది. చర్చాగోష్ఠికార్యక్రమానికి సాయంత్రం 5గంటలకు శ్రీ ఎం. శేషాచలపతి ప్రారంభోత్సవం చేస్తారు. డాక్టర్ మసూద్ హుస్సేన్ ఖాన్ అధ్యక్షత వహిస్తారు.

సాయంత్రం ఆరుగంటలకు "చిన్న కథ, నవల, నాటకం అనే అంశంపై జరిగే చర్చా గోష్ఠిలో తెలుగు విభాగానికి శ్రీ గోరాశాస్త్రి ఉర్దూవిభాగానికి డాక్టర్ మసూద్ హుస్సేన్ ఖాన్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

నేడే చూడండి
జగత్ - సైదాబాద్, హైదరాబాద్
రోజూ 3ఆటలు 2-30 6-00. 9-30
కంచుకోట
ఎన్ టి రామారావు కాంచన,
కాంతారావు, దేవిక, సావిత్రి,రాజనాల

17వ సంయుక్త వారం!
పద్మనాభం పిక్చర్స్ సమర్పించు
శ్రీ శ్రీ శ్రీ మర్యాదరామన్న
అప్సర - లాల్ దర్వాజ, హైదరాబాద్
రోజూ 3 ఆటలు. 2-30, 6-00, 9-30.
-వాణి రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!
చందమామ ఫిల్మ్స్
దొరికితే దొంగలు
నిర్మాత సంగీతం
డి. యల్. నారాయణ ఎస్ రాజేశ్వరరావు
తాళ్ళపల్లి రామారావు, రాజశ్రీ, రమణారెడ్డి వగైరా
అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు 2-30, 6-00, 9-30

హెచ్.ఎమ్.టి. ఫ్యాక్టరీ

(1వ పేజీ తరువాయి)

ఆకర్షిస్తున్నవనీ, ఇప్పటి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, భవిష్యత్తు గురించిఅనుమానాలకు ఎంతమాత్రమూ ఆస్కారం లేదని ప్రజలకు తాము చెప్పదలచామని అన్నారు. ఇట్టి క్లిష్ట పరిస్థితిని ప్రతిదేశమూ ఏదోఒక సమయంలో అనుభవించిందని ఆయన చెప్పారు. హెచ్ యం. టి భారీ ఇంజనీరింగ్ పరిశ్రమ భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం వంటి సంస్థలు దేశపారిశ్రామికాభివృద్ధికి ఉద్దేశించినవి పునాదులని శ్రీ అహ్మద్ చెప్పారు.

గిరాకీ, సరఫరాల మధ్య వ్యత్యాసాన్ని తొలగించడానికైతే హెచ్ యం టి. సంస్థ విస్తరణకు సభకాన్ని రూపొందించారనీ ఈ సభకం క్రింద హెచ్. యం. టి కాలూరు ప్రతి ఫ్యాక్టరీ ఉత్పత్తి చేసే సరుకులను రెండంతలు పెంచాలని సంకల్పించారని కేంద్ర మంత్రి చెప్పారు. ప్రస్తుతం ఎక్కొక్కఫ్యాక్టరీలో సాలీనా 5కోట్ల రూపాయలు విలువచేసే వస్తువులను ఉత్పత్తి చేస్తున్నారు. ఇకముందు పది కోట్ల రూపాయలు విలువచేసే వస్తువులను ఉత్పత్తి చేస్తారు.

స్థానిక హెచ్. యం. టి ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ బి. రామచంద్రవదు సమర్పణ చేసారు

ప్రారంభోత్సవ సభకు హాజరైన ప్రముఖులలో రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్ళై, శ్రీమతి థానుపిళ్ళై, కేంద్ర మంత్రులు డాక్టర్ యం. చెన్నారెడ్డి డాక్టర్ కె.ఎల్ రావు, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు ఉన్నారు.

ఆధునిక పరిశ్రమల భారీ ఎత్తున ఉత్పత్తికై ఉపకరించే సున్నితమైన యంత్ర పరికరాల ఉత్పత్తిలో భారతదేశాన్ని స్వయంపూర్ణంచేసే కృషిలో హైదరాబాద్‌లోని కర్మాగారానికి ప్రారంభోత్సవం జరగడం ముఖ్యఘట్టమని వర్ణించవచ్చు.

ఈ ఫ్యాక్టరీలో తయారయ్యే ప్రతి యంత్రం దేనికది ప్రత్యేకమైన నమూనాలో కొనుగోలుదారుల అవసరాలకు అనుగుణంగా తయారు చేయడం ప్రత్యేకించి పేర్కొనదగిన విశేషం. ఈ ఫ్యాక్టరీలో తయారయ్యే యంత్రాల ధరల సగటున రెండున్నర లక్షల రూపాయల వరకు ఉంటుంది. కెమ్‌షెడ్‌పూర్‌లోని టెల్కో సంస్థకొరకై నిర్మించిన యంత్రాల ఖరీదు ఒక్కొక్కటి 20 లక్షల రూపాయలవరకూ కూడా ఉంటుంది.

హైదరాబాద్-నర్సాపూర్ రోడ్డుపై నగరం శివార్లలోని కూకట్‌పల్లివద్ద 850 ఎకరాల విస్తీర్ణంకల స్థలంలో, క్రమబద్ధంగా కార్యాలయా, కర్మాగారాంతవాలతో కూడిన ఈ ఫ్యాక్టరీ ఆదర్శప్రాయమైనదని చెప్పవచ్చు. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఈ సంస్థ నాందివంటిది.

1964 జూలై నెలలో ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభమై మరుసటి సంవత్సరం డిసెంబర్ నాటికి పూర్తయినది. కర్మాగార యంత్రాలకు 1965 డిసెంబర్ 27న రాష్ట్ర ముఖ్యమంత్రిప్రారంభోత్సవం జరిపారు. పూర్తి స్థాయిలో ఉత్పత్తికి నేడు ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభోత్సవం జరిపారు

నగరంలో స్వాగతం

హైదరాబాద్, ఆగస్టు 4

రాష్ట్రంలో ఒకరోజు పర్యటన జరిపే నిమిత్తం ప్రధాని ఇందిరాగాంధి నేడిక్కడికి ప్రత్యేక విమానంలో వచ్చారు. ప్రధాని వెంట ఆమె పుత్రుడు సంజీవ్ కేంద్రమంత్రులు డాక్టర్ చెన్నారెడ్డి డాక్టర్ కె. ఎల్. రావు కూడా వచ్చారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గవర్నర్ శ్రీ పట్టంథాను పిళ్ళై ఎదురేగి ప్రధానికి సమాదర పూర్వకంగా స్వాగతమిచ్చారు.

శ్రీమతి థానుపిళ్లై, శ్రీమతి రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి, నిజామ్‌నవాబు, రాష్ట్రమంత్రులు, నగర మేయర్, ఉన్నతాధికారులు, అనధికార ప్రముఖులు విమానాశ్రయానికి వచ్చారు.

ఉస్మానియా బి.కామ్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాలు

HYDERABAD, Aug 4

The following is the provisional list of successful candidates in the B Com I Year (new regulations) examination of the Osmania University held in May 1967

12601 602 605 607 608 638 644
649 651 653 654 661 664 665 677
678 679 681 682 683 684 687 688
690 692 693 695 702 705 709 712
713 717 724 731 733 734 735 736
737 747 750 752 764 779 782 785
793 796 797 798 802 819 820 822
825 829 833 834 837 839 840 841
847 843 844 845 848 850 854 858
862 881 882 883 884 886 890 895
896 899 901 902 904 909 918 932
939 942 951 955 959 960 961 963
969 981 983 986 992

13003 004 013 019 020 021 022
023 024 025 026 028 030 031 033
034 040 042 044 046 047 048 049
050 051 052 058 059 060 064 073
083 087 088 090 091 096 108 120
122 127 130 132 133 134 135 150
154 155 162 164 168 180 182 184
185 188 190 191 192 194 195 197
198 199 200 201 202 203 204 206
207 208 216 217 219 228 232 233
234 240 243 246 256 259 265 267
270 272 280 281 282 283 284 286
293 298 301 313 315 322 328 329
331 332 340 341 348 351 358 375
382 390 391 406 408 409 410 413
420 423 426 427 429 431 440 443
453 456 462 483 486 493 494 498
499 504 505 506 507 508 511 517
529 531 532 534 536 537 538 541
545 550 551 557 558 561 563 566
567 568 569 571 572 573 574 575
577 578 581 582 583 584 586 587
593 594 600 606 607 608 624 628
633 635 636 640 642 648 656 663
666 668 671 679 682 685 707 708
709 720 721 725 731 737 739 743
744 748 749 750 753 757 759 764
766 772 781 784 790 810 811 822
823 825 831 834 835 846 847 853
858 864 868 902 906 907 908 915
916 921 927 928 929 930 931 934
936 948 950 962 971 979 986 988
990 991 994 996

14006 011 014 016 017 020 025
026 027 035 036 037 041 042 045
057 058 060 078 079 080 081 085
087 090 091 094 095 096 097 099
101 104 107 109 110 111 112 114
127 135 139 145 149 150 152 157
161 163 164 184 185 189 192 197
205 213 222 223 224 225 227 228
230 231 232 233 234 235 236 246
249 250 253 288 298 311 314 319
325 374 376 377 379 392 400 410
412 413 414 415 430 433 441 442
447 448 449 451 455 456 461 464
467 468 471 473 and 476

NOTE The results of the following candidates will be announced later

12632 636 648 658 659 725 726
727 728 729 738 739 740 741 756
762 827 847 852 867 910 917 919
936 984 997

13075 159 166 189 242 437 458
470 471 625 623 637 644 661 689
740 758 883 897 935 945 975
14012 019 077 183 188 255

పాక్ ఆక్షేపణల త్రోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్‌పై మనవిదేశాంగ మంత్రి రక్షణశాఖమంత్రి, ప్రధానమంత్రి చేసిన ప్రకటనలనుగురించి పాకిస్తాన్ పంపిన రెండు నిరసనపత్రాలను మనప్రభుత్వం తిరస్కరించింది

పాకిస్తాన్ డిప్యూటి హైకమిషనర్ నిన్న ఈపత్రాలను మనవిదేశాంగ శాఖలోని పాకిస్తాన్ విభాగం నిర్వహిస్తున్న సంయుక్త కార్యదర్శి శ్రీ వి.ఆర్.ఎస్ మణికి అందచేసినప్పుడు ఆయన వాటిని తిరస్కరించారు.

నిన్న ఈసమావేశం జరిగినప్పుడు ఈ నిరసన పత్రాలగురించిగాని మనవిభుత్వం వాటిని తిరస్కరించటం గురించిగాని ఎటువంటి ప్రచారమూ జరపవద్దని అంగీకారం కుదిరినదని అయితే పాకిస్తాన్ హైకమిషన్ తన నిరసన పత్రాలను పత్రికలకు విడుదల చేసినదని మన విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి చెప్పారు.

పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకవర్గాల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై శ్రీ చాగ్లా జూలై 10, ఆగస్టు 2వ తేదీలలో చేసిన ప్రకటనలకు సంబంధించినది, ఒక నిరసనపత్రం పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక వర్గాలవారు అతి ప్రశాంతంగా జీవిస్తున్నారని, వారికి భారతదేశంలోని అల్పసంఖ్యాక వర్గాలకంటే చాలా ఎక్కువగా భద్రతఉన్నదని పాకిస్తాన్ డిప్యూటి హైకమిషనర్ వాదిస్తున్నారు.

పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక వర్గాల క్షేమం గురించి 1950లో నెహ్రూ-లియాఖత్ ఒప్పందం జరిగినప్పటి నుండి భారతదేశానికి ఆందోళన ఉన్నదని మన ప్రభుత్వానికి అందిన వాస్తవిక సమాచారంపాకిస్తాన్‌లోనిఅల్పసంఖ్యాక వర్గాలను హింసిస్తున్నట్టు అక్కడి పత్రికలు ప్రకటించిన వార్తలు ఆధారంగానే మన విదేశాంగ శాఖమంత్రి ప్రకటనలు చేశారని పాకిస్తాన్ నిరసనలను తిరస్కరిస్తూ శ్రీమణి పాకిస్తాన్ దౌత్యాధికారికి చెప్పారు

ఈ విషయాలపై పార్లమెంటులో చర్చజరగడాన్ని ఏదోవిధంగా ఆపడం సంభవమేనా అని పాకిస్తాన్ దౌత్యాధికారి తెలుసుకోగోరారు.

భారతదేశంలో అమలు జరుగుతున్న వ్యవస్థలో ఈ సమాచారాన్ని తెలుసుకొనే హక్కు, ఈ విషయాలపై చర్చ జరిపే సంపూర్ణ పార్యభౌమాధికారం పార్లమెంటుకు ఉన్నదని శ్రీ మణి స్పష్టంచేశారు.

రెండవ నిరసన పత్రం జూన్ 5, 13 18 తేదీలలో మన విదేశాంగ శాఖ మంత్రి, జూన్ 28వ తేదినప్రధాని ఇందిరాగాంధి పాకిస్తాన్ వలన మన దేశానికి గల ప్రమాదం గురించి, పైన పాకిస్తాన్‌ల పొత్తు గురించి చేసిన ప్రకటనలకు సంబంధించినది. మన దేశానికి పాకిస్తాన్‌వల్ల పెరుగుతున్న ప్రమాదం గురించి ప్రధాని తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈప్రకటనపట్ల పాకిస్తాన్ దౌత్యాధికారి అభ్యంతరం తెలియజేశారని పాకిస్తాన్ అటువంటి ప్రయత్నాలే మీ చేయడం లేదని బుకాయించారని విదేశాంగ శాఖ ప్రతినిధి ద్వారా తెలిసినది.

ప్రభుత్వం వద్దగల సమాచారంఆధారంగానే ఈ ప్రకటనలు చేసినట్టు శ్రీమణి వివరించారు. భారతదేశంతో సంబంధాలను మెరుగు పరచాలన్న కోరికను వ్యక్తంచేస్తూ ఆగస్టు 1వ తేదీన అయూబ్‌ఖాన్ చేసిన రేడియో ప్రసంగాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ కోరిక ఆచరణరూపం ధరించేటట్టు చూడాలని భారత ప్రభుత్వం ఆకాంక్షిస్తున్నది. ఉభయదేశాల మధ్య సంబంధాలు బాగుపరచుకోవడానికి అవసరమైన మార్గాలను కనిపెట్టడం గురించి తాష్కెంట్ ప్రకటనలో అవకాశం ఉంది. ఈ విషయంలో పాకిస్తాన్ గైకొనవలసిన మొట్టమొదటిచర్య పాకిస్తాన్‌లోనూ, ఇతర దేశాలలోనూ అది జరుపుతున్న భారత వ్యతిరేక ప్రచారానికి స్వస్తి చెప్పడం అని శ్రీమణి స్పష్టం చేశారు.

చెరకు ధర

(1వ పేజీ తరువాయి)

కూడా సంతృప్తికరంగానే ఉంటే సాగులోని భూమి తగ్గిపోవడం వల్ల ఉత్పత్తి తగ్గిపోవడాన్ని, అధికోత్పత్తి ద్వారా కొంత వరకు సరిదిద్దుకోవచ్చునని ఆయన అన్నారు.

గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం 18లక్షల టన్నులవరకు ఉత్పత్తి పడిపోయిందని, ఇందువల్ల రాష్ట్రాల చక్కెర కోటాను తగ్గించవలసి వచ్చిందని 1967 ఫిబ్రవరి నెలవరకు సగటున 2.52 లక్షల టన్నులు ఇస్తున్నకోటాను 1967 మే నుండి 1.57లక్షలటన్నులకు తగ్గించవలసి వచ్చిందని శ్రీ మిండే చెప్పారు.

చక్కెరను అధిక ప్రమాణంలో వాడుకొనేవారి కోటాలలో పెద్దఎత్తున కోతపెట్టడంద్వారా కుటుంబావసరాల కోసం చక్కెరవంపిణీలో కనీసమాత్రపు తగ్గింపు అమలు జరపాలని రాష్ట్రప్రభుత్వాలను కోరామని ఆయన చెప్పారు. సరఫరా పరిస్థితిని మెరుగుపరచడానికై వచ్చేసంవత్సరంలో చక్కెర ఉత్పత్తిని అత్యధికంచేయడం అవసరం అని ఆయన అన్నారు. ఇందుకోసం గైకొనవలసిన చర్యలగురించి ప్రభుత్వం ఇప్పటికే తీవ్రంగా పరిశీలిస్తున్నదని, చెరకుధరను పెంచడం మరికొన్ని ప్రోత్సాహక చర్యలు గైకొనడం వీటిలో ఒకటని ఆయన చెప్పారు.

నదీజలాల వివాదం సమస్యపై కె.ఎల్.రావు సూచనవార్తనిరాధారం

అధికార ప్రతినిధి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 4 (యుఎన్ఐ)

తనపై కొన్ని అపవాదులు రావడం దృష్ట్యా అంతరాష్ట్ర నదీజలాల వివాదం సమస్యను పరిశీలించడం సాధ్యతను తనకు బదులుగా ఒక సీనియర్ కేబినెట్ మంత్రికి అప్పగించాలని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. యల్. రావు ప్రధానికి సూచించినట్టు కొన్ని పత్రికలలోవచ్చిన వార్త సరియైనది కాదనీ, ఈ వార్తకు ఏ విధమైన ఆధారమూలేదని ఒక అధికార ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు.

లీషావ్ చీ భవనం చుట్టూ రెడ్‌గార్డుల శిబిరాలు

టోకియో ఆగస్టు 4 (పి.టి ఐ)

చుంగ్ నాన్ హై ముట్టడిని తొలగించవలసినదిగా చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర రివల్యూషనరీ కమిటీ రెడ్‌గార్డులకు విజ్ఞప్తి చేసింది

చుంగ్ నాన్ హై పెకింగ్‌లో చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకుల నివాస భవనాలు ఉన్నచోటు.

లీ షావ్ చీ నివాసభవనానికిచుట్టూ రెడ్‌గార్డులు. శిబిరాలను, గుడారాలను వేసుకొని రాత్రిం బవళ్ళు కేకలు వేస్తున్నారు, ఆయనను ఇటునుండి తొలగించి రెడ్‌గార్డులకు అప్పగించ వలెనని త్రదర్శనలు జరుపుతున్నారు.

నేడే చూడండి! నేడే చూడండి!!
ఎస్. వి. ఆర్. ఫిల్మ్స్ వారి
SVR FILMS
చదరంగం
దర్శకత్వం: ఎస్ వి. రంగారావు
సంగీతం: టి వి. రాజు
ఎస్. వి రంగారావు జమున, హరనాథ్
రమణారెడ్డి, సూర్యకాంతం, అంజలీదేవి, రాజబాబు
రీగల్ (ఖైరతాబాద్, హైదరాబాద్)
రహత్ (ముషీరాబాద్, హైదరాబాద్)
రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30
-పూర్ణారిలీజ్-

నేడే చూడండి! నేడే చూడండి!!
రవీంద్ర ఆర్టు పిక్చర్స్
జమిందార్

నటరాజ్ - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30
-దివ్యదత్త రిలీజ్

6వ సంయుక్త వారం!
శ్రీ ప్రొడక్షన్స్ సమర్పించు
మరపురాని కథ

నిర్మాత సుందర్ లాల్ నహాటా, డూండీ
దర్శకత్వం. వి. రామచంద్రరావు బి. ఏ.
సంగీతం. టి చలపతిరావు
కృష్ణ, చంద్రమోహన్, కాంచన, పద్మశ్రీ నాగయ్య
చదలవాడ, వాణిశ్రీ, సంధ్యారాణి
ప్రభాత్ హైదరాబాద్ సాగర్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2_00, 6_00, 9_30
రమేష్ - నిజామాబాద్ లక్ష్మి - వరంగల్
— రాజశ్రీ రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!
ప్రేక్షకులు పొగడుచున్న అత్యుత్తమ చిత్రం
నరేష్ సైగల్స్
"జబ్ యాద్ కిసీకి ఆతీ హై"
(ఈస్ట్‌మన్ కలర్)

మాలాసిన్హా, ధర్మేంద్ర, అభిభట్టాచార్య.
నిర్మాణం, దర్శకత్వం: నరేష్ సైగల్,
సంగీతం మదన్ మోహన్
నవరంగ్ ఆశా హైదరాబాద్ కాలిబండ
ప్యారడైజ్ - సికింద్రాబాద్
నేడు, రేపు 4 ఆటలు:
12_00, 3_15 6_30, 9_30
అడ్వాన్స్ బుకింగ్
నవరంగ్: ఉ. 11-00 నుండి 1-00 గంట
ఆశా, ప్యారడైజ్: ఆటల సమయాలలో
సాదియా ఫిరోజ్ మహల్ శారద రీగల్ చంద్రకాంత్ తీరందాస్ గుల్జార్
పొరంగాబాద్ పర్భణి నాందేడ్ లాతూర్ రాయచూర్ గుల్బర్గా లీదర్
రాజశ్రీ పిక్చర్స్ (ప్రైవేటు) లిమిటెడ్ రిలీజ్

Printed by K. R Pattabhiram B.A for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher K. R Nandagopal L.M.E.E. Editor. Gora Sastry.